స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 * సంచిక 264 * * హైదరాబాద్ శనివారం 13-10-62 * * 4 పేజీలు 7 నయాపైసలు

ట్రాంబే పవర్ స్టేషన్ విస్తరణకు అమెరికా ఋణం

బొంబాయి, అక్టో 12. [illegible] బేలోని తాతా పవర్ స్టేషన్‌లో 60 వేల కిలోవాట్ల విద్యుత్ [illegible] ప్రస్తుతపు మూడు జనరేటర్లకు 125 వేల కిలోవాట్ల [illegible] శక్తిగల యూనిట్‌ను కలిపి విస్తరించడానికి అవసరమైన మొత్తం విదేశీ దేవ్యం 17.9 మిలియన్ డాలర్లు అమెరికా ఋణం యిస్తుందని నేడు రాయబారి గాల్‌బ్రెత్ ఇక్కడ ప్రకటించాడు. అమెరికా సహాయంతో నడుస్తున్న ప్రాజెక్టుల సందర్శన యాత్రలోనున్న గాల్‌బ్రెత్ తన పర్యటన ప్రోత్సాహకరంగా ఉందన్నాడు. అమెరికా తన సహాయాన్ని ఇండియాకు కొనసాగించాలన్న తన అభిప్రాయం యీ పర్యటనతో మరింత దృఢము, ధృవము అయిందన్నాడు.

నిర్బంధంనుండి కలోంజీ పలాయనం

ఎలిజబెత్‌విల్, అక్టోబర్ 12: కాంగోలోని దక్షిణకసై రాష్ట్రాన్ని ఆక్రమించి పేర్కొనబడిన అల్బర్టు కలోంజి కేంద్ర ప్రభుత్వ నిర్బంధం నుండి తప్పించుకొని నేడు కటాంగా రాజధాని తేరుకున్నాడు. వారం దినాల క్రితమే అతడు నిర్బంధంనుండి పారిపోయినట్లు వార్తలు వెల్వడ్డాయిగాని కాంగో ప్రభుత్వం వాటిని ఖండించింది. కటాంగా వలెనే దక్షిణ కసైని కూడా కాంగోనుండి వేరుగా ఉంచడానికి కలోంజీ ప్రయత్నించాడు. గత ఏప్రిల్‌లో ఈ వేరాని కై దేశ్యాపిత విధానంగా ఆపీలుపై దాన్ని వేగానికి తగ్గించారుగాని వెంటనే ఖైదు నుండి పారిపోయి బెల్జియంగా వచ్చాడు.

చైనా సుండి సరిహద్దు విముక్తికి మన దళాలకు పూర్తి ఉత్తర్వులు

తేదీ నిర్ణయం సైనిక శాఖకే వదిలామని ప్రధాని నెహ్రూ ప్రకటన

ఇక చర్చలకు ఆస్కారమే లేదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 12

నేఫా ప్రాంతంలో చైనా ఆక్రమణలో వున్న భారత సరిహద్దులను విముక్తి చేయుటకు భారత సాయుధ దళాలకు ఉత్తర్వులివ్వబడినాయని ప్రధాని నెహ్రూ యిక్కడ వెల్లడించారు. చైనాదళాలను భారత సరిహద్దుల నుంచి తొలగించే తేదీ తాము నిర్ణయించలేమని యీ వ్యవహారం పూర్తిగా సైనిక శాఖకు సంబంధించినదని ఆయన చెప్పారు.

భారత ప్రధాని శ్రీ నెహ్రూ సింహళంలో మూడు రోజుల పాటు పర్యటించుటకై నేడు విమానంలో మద్రాసుకు బయలుదేరి వెళ్ళడానికి ముందు పాలం విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ పై విషయాలను తెలియచేశారు.

చైనాతో సంప్రదింపులు జరిపే అవకాశాలు ముగిసినట్లేనా అని విలేఖరులు అడిగిన ప్రశ్నకు ప్రధాని శ్రీ నెహ్రూ జవాబు చెబుతూ నేఫా రంగంలో దురాక్రమణ సాగుతూవుండగా సంప్రదింపులు జరగడానికి అవకాశం లేదన్న అభిప్రాయాన్ని వెల్లడించారు.

సరిహద్దుల నుంచి చైనా దళాలను ఖాళీ చేయించటం యెప్పుడు జరుగుతుందన్న ప్రశ్నకు ఆయన యిచ్చిన సమాధానంలో శీతకాలం ప్రవేశించిన కారణాన యీ సందర్భంలో ఒక తేదీని నిర్ణయించటం తనకు సాధ్యం కాదన్నారు.

చైనా దళాలు సరిహద్దులలో అధిక సంఖ్యలో పుంజుబడ్డాయన్న దానికి ప్రధాని శ్రీ నెహ్రూ జవాబు చెబుతూ పరిహద్దు ప్రాంతంలో ఉన్న చైనా సైనికుల అసలు సంఖ్య తమకు తెలియదని వారు చాలా దగ్గరనుంచి భారతభూప్రాంతానికివచ్చి ఉంటారని ఆయన పేర్కొన్నారు.

సరిహద్దులలో భారత-చైనా సాయుధ దళాలమధ్య యుంకా పోరు సాగుతున్నదా అన్న ప్రశ్నకు ప్రధాని శ్రీ నెహ్రూ బదులుచెబుతూ ఉభయుల మధ్యపోరాటమనేది జరుగుట లేదని అప్పుడప్పుడు జరుగుతోందని చెప్పారు. చైనా దురాక్రమణ వైఖరి ఆసియాలోని స్వతంత్ర దేశాలను భయపెడుతున్నదా అన్నదానికి యీ విషయం తమకు తెలియదని ఈ వైఖరి తమకు తమ దేశీయులకు భయంకలిగించేస్థితిలో వున్నదని చెప్పారు. ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ప్రత్యేకఐ-ఎ-ఎఫ్-విస్ కౌంటువిమానంలో మద్రాసుకు వెళ్లారు. ఆయనవెంట వున్నవారిలో శ్రీమతి ఇందిరాగాంధి, కామన్వెల్త్ కార్యదర్శి శ్రీ వై. డి. గుండేవియా కలరు- కేంద్ర ఉక్కు, భారీపరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం పోర్టు ఫోలియోలేని మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి కూడ ఇదే విమానంలో మద్రాసుకు వెళ్ళారు. ప్రధాని శ్రీ నెహ్రూకు పాలం విమానాశ్రయంలో వీడ్కోలు యివ్వవచ్చిన వారిలో కేంద్ర మంత్రిమండలి సభ్యులు, ఉన్నతాధికారులు, సిలసీప్ ఛార్జి ఎయిర్ వైస్ మార్షల్ బి. పి. తిరుగర్తన్. మొదలయినవారు వున్నారు. ప్రధాని శ్రీ నెహ్రూ బృందం నేటి రాత్రి మద్రాసులోగడిపి రేపు కొలంబోకు వెళ్ళుతారు.

మద్రాసుకు ఆగమనం

ప్రధాని శ్రీ నెహ్రూ సింహళ ప్రయాణంపై నేటి మధ్యాహ్నం ఢిల్లీలో బయలుదేరి యీ సాయంత్రం ప్రత్యేక విమానంలో మద్రాసు చేరారు- ఆయనవెంట శ్రీమతి ఇందిరాగాంధి. కేంద్ర మంత్రులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ టి. టి. కృష్ణమాచారి కూడా మద్రాసు వచ్చారు. మద్రాసు గవర్నర్ శ్రీ ఎం. భక్తవత్సలం, ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, కాబినెట్ మంత్రులు, కేంద్ర ప్రణాళికాశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సి. ఆర్. వట్టాతిరామన్‌లు విమానాశ్రయంలో శ్రీ నెహ్రూకు స్వాగతమిచ్చారు.

శ్రీ నెహ్రూ రాత్రి మద్రాసులో విశ్రమించి రేపు కొలంబోకు బయలు దేరుతారు.

విమానాశ్రయం వెలుపల స్వాతంత్ర్య రక్షకదళానికి చెందిన 5 వేలమంది వలంటీర్లు కారులుతీసి నిలబడి ప్రధాని కారు రాజకపడ్‌కు వెళ్ళుతుంటే జయజయ ధ్వానాలు చేశారు. "దేశద్రోహులకు మరణమేళక", "ద్రవిడ బాడ్ డిమాండు నశించాలి", "ఇండియాను రక్షించండి". "వెర్రాటు ఘోరద్రోహచర్య"అని వ్రాయబడిన ప్లాకార్డులన్నీ కూడా వారు ప్రదర్శించారు.

కొలంబోలో స్వాగత సన్నాహాలు

సింహళ ప్రభుత్వం ఆహ్వానంపై భారత ప్రధాని శ్రీ నెహ్రూ సింహళంలో 3 రోజుల పాటు పర్యటించుటకై మద్రాసు నుండి రేపు కొలంబోకు చేరుకొనే సందర్భంగా ఘనముగా స్వాగతం చెప్పడానికి భారీ యెత్తున సన్నాహాలు జరిగాయి. రత్నమాల విమానాశ్రయం నుంచి క్విన్సు వీధి వరకు భారత ప్రధాని వెళ్ళే మార్గాన్ని గత కొలది రోజులుగా యిక్కడ వర్తకులు కురుస్తున్న పటికి లెక్క చేయకుండా అందంగా అలంకరించారు. ఈ అలంకరణ వర్తకుల వల్ల చెక్కు చెదరలేదు. ఆయన రాక సందర్భంలో దేశంలోని పత్రికలు ప్రత్యేక సంచికలను ప్రచురిస్తున్నాయి పిలోవ్ రేడియో భారత ప్రధాని నెహ్రూ ప్రసంగాలను ప్రసారం చేయడానికి యేర్పాటు చేసింది. ప్రధాని శ్రీ నెహ్రూ సింహళ ప్రతినిధుల సభలోను, నవిన్నాలోని ఆయుర్వేద రిసెర్చి యిన్‌స్టిట్యూట్ ప్రారంభోత్సవంలోను యీనివర్సిటీలో దేశాల అభివృద్ధి సాధనలో సైన్సుకు వున్న స్థానం అన్న అంశంపైనను ఉపన్యసిస్తారు.

భారత ప్రధాని శ్రీ నెహ్రూ గౌరవార్థం సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండార్ నాయకే చేయు విందును జాయ్ కాట్ చేయుటకు ఫెడరల్ పార్టీ నిశ్చయించింది-సింహళంవస్తున్న ప్రముఖవ్యక్తిని అవమానించే ఉద్దేశంతో తామీనిర్ణయాన్ని తీసుకోలేదని తమ పార్టీని, ఇక్కడి తమిళులను సింహళ ప్రధాని సరిగా చూడవందున యీ నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని ఫెడరల్ పార్టీ నాయకులు శ్రీ ఎస్. జె. వి. చెల్వనాయగం చెప్పారు- విమానాశ్రయం వద్ద భారతప్రధానికి స్వాగతం చెప్పడానికి హాజరువారు లనిందని, ఇండియా హౌస్‌లో ప్రధాని నెహ్రూకు ఇండియన్ కమీషనర్ చే ఇవ్వబడే విందుకు వెళ్ళవలసిందని తమ పార్టీ సభ్యులకు సూచించామని శ్రీ చెల్వనాయగం తెలియచేశారు.

టిబెట్ పై భారత గూఢచారి విమానం!

పెకింగ్ ఆరోపణ: వివిధ సంఘటనలను పేర్కొంటూ చైనా నిరసన పత్రాల పరంపర

పెకింగ్, అక్టోబర్ 12

టిబెట్‌లో గూఢచారి కార్యక్రమ నిర్వహణకై ఒక భారత విమానం నిన్న గంటసేపు టిబెట్ భూభాగంమీద ఎగిరిందని నవ చైనా వార్త సంస్థ నేడు పేర్కొన్నది. అక్టోబరు 10 న భారత విమానం ఒకటి లాసామీద, టిబెట్ ప్రాంతంమీద ఎగిరినందు కొక నిరసన పత్రం కూడా పంపబడింది.

భారత విమానం నిన్న 12-30 అకు రుడోక్ అను చోటికి పశ్చిమంగా 50 కిలోమీటర్ల దూరం వరకు వచ్చిందనీ తర్వాత అది తోంగ్ కనుమ వైపువెళ్లి పాన్‌గాంగ్ పర్వతం, పాన్‌గాంగ్ సరస్సులమీదుగా- చైనా భూభాగంలోకి 25 కిలోమీటర్ల మేర చొచ్చుకు వచ్చి-ఎగిరినట్లు ఆరోపించబడింది- పెకాంగ్ ప్రాంతంలో భారత సేనలు చైనా వారిపై దాడిజరిపి 22 మందిని నష్టం కలిగించినట్లు ఆరోపిస్తూ యీ సంఘటనపై కూడా చైనా మరో నిరసనపత్రం భారత ప్రభుత్వానికి అందజేసింది. భారత ప్రభుత్వం అదేవనిగా దురాక్రమణ తత్వాన్ని ప్రదర్శిస్తూ యుద్ధజ్వాలల్ని రేగగొడుతున్నదనీఉభయపక్షాలనష్టాలు సంభవిస్తే ఇండియాదే బాధ్యతకాగలదనీ యీ నిరసన పత్రాల్లో హెచ్చరికలు చేయబడ్డాయి.

ఢిల్లీలో 10 దినాలక్రితం అక్టోబర్ 1న చైనా ప్రజా రిపబ్లిక్ స్థాపనోత్సవ సందర్భంగా చైనా రాయబారకార్యాలయంలో జరిగిన ఉత్సవంపట్ల నిరసన ప్రదర్శనలు ఢిల్లీలో జరిగినందుకు కూడా మరో నిరసనపత్రం నిన్న భారత ప్రభుత్వానికి అందజేయబడింది- రాయబార కార్యాలయానికి వాటి ప్రదర్శకులు కరపత్రాలుకూడా పంపడానికి ప్రయత్నించారట- భారత రాజ్యాంగం ప్రకారం ప్రదర్శనలు జరుపనియ వచ్చునని భారత విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ ప్రకటనకూడా చేశారనీ కాగా యీ ప్రదర్శనలు ముందే నిర్ణీతమై జరుపబడినట్లు పోలీసుహెచ్చరిక లేనట్లు భావించాల్సి వస్తుందనీ ఆ నిరసన పత్రంలో చైనా ఆరోపించింది.

అనంతపురంలో ప్రణాళికా సమాచార కేంద్రము

హైదరాబాద్, అక్టో 12

అనంతపురంలో ప్రభుత్వ అర్టు కళాశాలవారు ఏర్పాటు చేసిన ప్రణాళికా సమాచార కేంద్రానికి ఈ నెల 10వ తేదీన ఆంధ్రప్రదేశ్ లోని పంచవర్ష ప్రణాళికాప్రచారశాఖ తాలూకు రీజియన్ ఆఫీసర్ శ్రీ పి. ఎస్. వి. రావు ప్రారంభోత్సవం జరిపారు. ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తూ ఆయనఇటువంటి కేంద్రంమూలముగా విద్యార్థులు ప్రణాళిక క్రింద ఉన్నత విద్యాధ్యయనం కొరకు ఏమేమి సౌకర్యాలు కల్పించబడినాయో నైపుణ్యతలేక్నాలజీలలో ఏయే స్కాలర్‌షిప్పులు లభించగలవో తెలుసుకోడానికి వీలవుతుందని అన్నారు.

కళాశాల ప్రధాన అధ్యాపకులు, కళాశాల ప్రణాళికాగోష్ఠి అధ్యక్షులు అయిన శ్రీ టి. ఆర్. దీనదయాళ్ అధ్యక్షత వహించారు. అనంతపురములో భారత యువక సమాజంవారు "జాతీయ సమైక్యత"గురించి చర్చించేందు ఏర్పాటుచేసిన సమావేశాన్ని కూడా శ్రీ పి.ఎస్.వి. రావు ప్రారంభించారు

దేశంలో దాదాపు పదిహేనులక్షల నూనెగానుగలు

హైదరాబాద్, అక్టోబర్ 12

దేశంలో మొత్తం 1495100 నూనె ఫ్యాక్టరీలు వున్నాయి. అయితే వాటిలో 7500 ఫ్యాక్టరీలు మాత్రమే యంత్రాలతో నడుస్తున్నాయి. మిగిలినవన్నీ ఎద్దులవల్లనే గానుగాడబడుతున్నవి. ఇలా గానుగల వల్ల పట్టే నూనెయే ఆరోగ్యవంతం, శ్రేష్ఠమూనని నిపుణులు చెబుతారు. రోజుకు ప్రతిమనిషికీ మూడౌన్సుల నూనె అవసరం. ఈ నూనెగానుగల పరిశ్రమవల్ల పేదవారికి జీవనోపాధి, ప్రజలకు ఆరోగ్యం కూడా సమకూరుతుంది. అని రాష్ట్ర ఖాదీ గ్రామోద్యోగ సంఘ కార్యదర్శి పండిత నరేంద్రజీ నూనె గానుగల సప్తాహాన్ని ప్రారంభిస్తూ అన్నారు. ఇవ తేదీన ఈ సప్తాహం ప్రారంభమైంది.

కేరళ పంచాయతి ఎన్నికలు

పి. ఎస్. పి. నిర్ణయం

తిరువేంద్రం, అక్టోబర్ 12

డిసెంబర్‌లో కేరళలో జరుగనున్న పంచాయతి ఎన్నికల్లో పార్టీ పోటీ పడికపై పోటీ చేయరాదని కేరళ ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం నేడు నిర్ణయించింది.

శాసనసభలోను, వెలుపలా కూడా నిర్మాణాత్మక మయిన ప్రతిపక్షంగా పార్టీ వ్యవహరించాలని కూడా నిర్ణయించబడింది.

జపాన్ రాయబారి కార్యాలయంపై రాళ్ళ వర్షం

ఆసియా క్రీడలపట్ల చూపిన వైఖరికి నిరసనగా

జకర్తా అక్టోబర్ 12

ఇటీవల జరిగిన ఆసియా క్రీడా కార్యక్రమాలపట్ల జపాన్ మిత్రుత్వ రహిత వైఖరి అవలంబించినందున నిరసనగా 80మంది ఇండోనేషియన్ల జట్టు నిన్న ఇక్కడిజపాన్ రాయబారి కార్యాలయంపై రాళ్లురువ్వారు.

ఈ సంఘటనవల్ల రాయబార కార్యాలయ భవనానికిచెందిన కొన్ని కిటికీలు భవన అవరణలో వున్న 3 కార్లు దెబ్బతిన్నాయని యె వరికి గాయాలు తగులలేదని జపాన్ రాయబారి కార్యాలయ ప్రతినిధి చెప్పారు.

ఈ ప్రదర్శకులలో యిద్దరిని రాయబారి కార్యాలయాన్ని కాపలాకాయు రక్షణదళాలు అరెస్టు చేశాయి. ప్రదర్శనం జరుగుతుందని బయలుదేరినపుడు కార్లదృష్ట్యా రక్షణదళాలు గురువారం ఉదయం నుంచి జపాన్ రాయబారి కార్యాలయంవద్ద వుంచబడ్డాయి. కార్యాలయంపై రాళ్ళురువ్వడానికి కొన్ని నిమిషాలకుముందు ప్రదర్శకులలో 5 గురు రాయబారి కార్యాలయంలోకి వచ్చి 4వ ఆసియా క్రీడలపట్ల జపాన్ చూపిన వైఖరి నిరసిస్తూ ఒక ఫిటీషను అందచేశారని జపాన్ దౌత్య కార్యాలయప్రతినిధి పేర్కొన్నారు.



కరమనఘాట్ గ్రామంలో జపాన్ సంస్థ సహాయంతో ప్రయివేటు రంగంలో ఏర్పాటైన వాటర్ మీటర్ ఫ్యాక్టరీకి రాష్ట్ర పరిశ్రమల మంత్రి డా॥ ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య ప్రారంభోత్సవం జరిపినప్పుడు ముఖ్య మంత్రి శ్రీ సంజీవ రెడ్డితో కలసి అక్కడ తయారయ్యే వాటర్ మీటర్లను పరిశీలిస్తున్న దృశ్యం.

కాశ్మీర్ ప్రజల నిర్ణయాన్ని శిరసావహిస్తాం

అంతేకాని స్వయం నిర్ణయాధికారావకాశం ఇవ్వాలన్న డిమాండు వదులుకోజాలమని పాకిస్థాన్

న్యూయార్క్, అక్టో 12

కాశ్మీర్ సమస్య స్వయం నిర్ణయాధికార సిద్ధాంతం ప్రకారమే పరిష్కారం కావాలన్న తమడిమాండును వదులుకోడంగాని కాశ్మీరం చేయడం గాని జరుగనేరదని పాకిస్థాన్ నేడు భారత దేశానికి తెలియజేసింది.

వారందివాల్రకితం భారత శాశ్వత ప్రతినిధి శ్రీ చక్రవర్తి ఐక్యరాజ్య సమితిలో కాశ్మీర్ సమస్యపై కావించిన ప్రసంగానికి నేడు జవాబిస్తూ పాకిస్థాన్ విదేశాంగ మంత్రి మహమదలీ ఈ విషయం స్పష్టపరిచాడు.

కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారం హక్కు ఉన్న విషయం ఏనాడో ఆమోదింపబడిందనీ దాన్ని ఇండియా, పాకిస్థాన్, ఐక్యరాజ్య సమితి గుర్తించే ఉన్నాయనీ. ఐక్యరాజ్య సమితి సభ్యరాజ్యంగా ఇండియా ఈ విషయంలో తన బాధ్యతల నుండి వైదొలగజాలదనీ మహ్మదలీ అన్నారు.

ఇటీవలగా సమితి చర్చలలో ఇతర సమస్యలు పరిశీలనకు వచ్చినప్పుడెల్ల స్వయం నిర్ణయాధికార సిద్ధాంతాన్ని పేర్కొనడానికి ఇండియా సిగ్గుపడుతున్నట్లు కూడా మహ్మదలీ అన్నాడు. కాశ్మీర్ విషయంలో పాకిస్థాన్‌కుపెద్ద ప్రతిష్టంభన ఎదురైన మాట నిజమే. ఆ సమస్యలో పాకిస్థాన్‌కున్న సంబంధము మాట అలాఉంచినా కాశ్మీర్ ప్రజలలో భౌగోళికార్థిక సాంస్కృతిక రంగాలందు పాకిస్థాన్‌కుగలసంబంధాలవలన కాశ్మీర్ ప్రజలేమి నిర్ణయించినా శిరసావహించడానికి పాకిస్థాన్ సిద్ధంగా ఉందని మహ్మదలీ అన్నాడు. అందుకనే కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారపు హక్కు నివ్వాలని పాకిస్థాన్ కోరుతున్నదనీ, ఈ డిమాండును వదులుకోడానికిగాని, కాశ్మీరము చేయడానికి గాని పాకిస్థాన్‌కు ఇష్టంలేదనీ అతడు తెలిపాడు.

నిజానికి స్టాటస్టిక్స్‌కు ఉన్న తేడా

హైదరాబాద్, అక్టో 12

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అవిభక్త మద్రాసు ప్రభుత్వంలో ఆటవీ శాఖ మంత్రిగా ఉన్న రోజుల్లో చెరుకు మార్కెటు నాటడాన్ని గురించిన స్టాటస్టిక్స్ చూడగా ఏటా కొన్ని వేలు ఖర్చుచేయబడి ఎన్నో చెట్లు నాటబడినట్లు కనిపించిందట. తీరా ఆయన స్వయంగా పోయిచూస్తే ఒక్క చెట్టుకూడా లేదట.

నేడుజిల్లాలోల్లోఅర్థగణాంక వ్యవహారాల కేంద్రీ సాంకేతిక సలహా సంఘ సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ సంజీవరెడ్డి పైవిషయం పేర్కొన్నారు.

చైనా- పాకిస్థాన్ సరిహద్దు చర్చలు పెకింగ్‌లో ప్రారంభం

పెకింగ్, అక్టో 12

పాకిస్థాన్-చైనా దేశాల మధ్య వివాదగ్రస్తమైన సరిహద్దుల్ని గురించి ఉభయ ప్రభుత్వాల ప్రతినిధులు నేడిక్కడ చర్చలు ప్రారంభించినట్లు నవ చైనా వార్తాసంస్థ ప్రకటించింది.

పంచాయతీ సమితుల సభ్యుల పదవీకాలం పొడిగింపు

హైదరాబాద్, అక్టో 12

1959 అక్టోబరు 2వ తేదీన నవంబరు 21వ తేదీల్లో ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం ఏర్పాటైన అన్ని పంచాయతీ సమితులకు ఎన్నికయిన, నామినేట్ అయిన సభ్యుల పదవీకాలాన్ని, అధ్యక్షులు ఉపాధ్యక్షుల పదవీకాలాన్ని, ఈ నెల 1వ తేదీ నాటికి స్థాయీసంఘాలలో సభ్యులుగా వున్నవారి (పంచాయతీ సమితుల సభ్యులు కాని వారు) పదవీకాలాన్ని 1964 జూన్ 30వ తేదీ వరకూ ప్రభుత్వం పొడిగించింది.

ఈ ఉత్తర్వులు మహబూబ్ నగర్ జిల్లాలోని షాద్‌నగర్ బ్లాకు పంచాయతీ సమితికి, ఇంకా 288 ఇతర సమితులకు వర్తిస్తాయి. రద్దు చేయబడిన పల్లిపేట పంచాయతీ సమితికి యీ ఉత్తర్వులు వర్తించవు.

ఐదుగురు నేపాల్ హోంగార్డుల మృతి

బుధవారంనాడువిప్లవకారులతో సంఘర్షణ

పాట్నా, అక్టో 12

బుధవారంనాడు ఉదయం నేపాలీ హోంగార్డు దళాలకు నేపాల్ విప్లవకారులకు మధ్య పశ్చిమ నేపాల్ లోని కృష్ణనాగ నగరంవద్దజరిగినఘర్షణలో ఒక అధికారితోసహా 5 గురు నేపాల్ హోంగార్డులు మరణించారు. మరో ఆర్గురు గాయపడ్డారు. మూడు గంటల సేపు పోరాటం సాగింది-

విప్లవకారుల వద్దన ఏమీ నష్టం సంభవించలేదు- విప్లవకారులు ఆయుధాలు మందుగుండు సామగ్రి చేజిక్కించుకొని అడవుల్లోని తమ రహస్య స్థావరాలకు పారిపోయారట.



అర్థ గణాంక వ్యవహారాల కేంద్ర సాంకేతిక సలహా మండలి ద్వితీయ సమావేశాన్ని 11వ తేదీన జాల్లిహిల్లో ప్రారంభిస్తూ ఉపన్యసిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ప్రణాళిక మంత్రి డా॥ దేన్నారెడ్డి అధ్యక్షత వహించారు.

చివరకు ప్రాంతీయ భాషల్లోనే బోధన

యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ల సమావేశం ఉపసంఘ అంగీకారం

న్యూఢిల్లీ, అక్టో 12

విశ్వవిద్యాలయాలలో తుట్టతుదకు ప్రాంతీయ భాషలలోనే బోధన జరగాలనీ యూనివర్సిటీల మధ్య సంబంధాలకు ఇంగ్లీషును హిందీని వాడాలనీ యిక్కడ వైస్‌ఛాన్సలర్ల సమావేశపు బోధనా భాషా వ్యవహారాల ఉపసంఘం అంగీకరించినట్లు తెలిసింది.

ఈ ఉపసంఘానికి డా॥ సి.డి. దేశముఖ్ అధ్యక్షుడు. దీని నివేదిక రేపు వైస్ ఛాన్సలర్‌ల సమావేశములో ప్రవేశపెడతారు. నేడీ ఉపసంఘం అంగీకరించిన బోధనాభాషా సూత్రం జాతీయ భావసమైక్యతా మండలి సిఫార్సులకు అనుగుణముగానే ఉన్నది.

నేడీ ఉపసంఘం యూనివర్సిటీల్లో అడ్మిషన్‌లను గురించిగూడా పరిశీలించింది. మార్పులు అమలు జరుపడంలోయూనివర్సిటీలకుండేస్వేచ్ఛను యే మాత్రం నిరోధించరాదని ఈ ఉపసంఘము భావించింది. పాఠ్య గ్రంథాల తయ్యారీ, బోధనా భాషకు చెందిన నిర్ణయాల అమలునకుగాను కేంద్రంలో ఒక సహకార యంత్రాంగం యేర్పాటుకావాలని కూడా ఆలోచించబడినట్లు తెలుస్తున్నది. సహ భాషగా ఇంగ్లీషుకూడాఉంటున్నందున మాతృభాషలో విద్యార్థులకు విద్యార్థులు సుముఖులుగా ఉండకపోవచ్చునని ఒకరు సందేహం వెలిబుచ్చగట దేశ సమైక్యతా పరిపాలనా సామర్థ్యముల సాధనకుగాను అఖిలభారత పోటీ పరీక్షలు ఇంగ్లీషులోనే నిర్వహించాలని మరో సూచన కూడా పరిశీలించబడినది.

వైస్‌ఛాన్సలర్‌ల సమావేశం నిన్న ప్రారంభమయింది. ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోపన్యాసమిచ్చారు. కేంద్ర విద్యామంత్రి శ్రీ మాలి నిన్న అధ్యక్షత వహించారు.

శుద్ధాయుర్వేద విద్యార్థుల నిరాహారదీక్ష

ప్రభుత్వ వైఖరికి నిరసనగా

హైదరాబాదు, అక్టో 12

స్థానిక ఆయుర్వేద కళాశాలలోని శుద్ధాయుర్వేద విద్యార్థుల డిమాండ్లపట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా (కళాశాల విద్యార్థి) శ్రీ మోహన్ రాజ్ ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించి నిన్నటికి 11 రోజులు పూర్తి అయినవి. నలుగురు విద్యార్థులుగల 2వ జట్టు యీదీక్షలో పాల్గొన్నది ఈ జట్టులో ఒక విద్యార్థిని కూడా వున్నది. ఈ నలుగురు యీనెల 8నుంచి నిరవధిక నిరాహార దీక్షవూనారు.

శుద్ధాయుర్వేద విద్యార్థుల డిమాండ్లను బలపరుస్తూ అఖిలభారత సమాజవాది యువజనసభ ప్రధాన సంయుక్త కార్యదర్శులు జానేశ్వర్ మిశ్రా, టి. చౌదరి సంయుక్త ప్రకటన చేశారు. హైదరాబాదు విద్యార్థిసంఘ ప్రధాన కార్యదర్శి కూడా శుద్ధాయుర్వేద విద్యార్థుల పోరాటానికి సమర్థిస్తూ ఒక ప్రకటన చేశారు.

బాలానందంలో బాలవికాస్ తరగతులు

హైద్రాబాద్, అక్టోబర్ 12

ఆంధ్ర బాలానంద సంఘం అధ్యర్యాన మొన్న విజయ దశమి నాడు "బాలవికాస్" తరగతుల ప్రారంభోత్సవం జరిగింది.

పద్మశ్రీ మాడపాటి హనుమంతరావు చిన్నారిబాలల మానసిక విజ్ఞాన తరగతులను ప్రారంభిస్తూ, ఆంధ్ర బాలానంద సంఘము బాలలకుచేస్తున్న సేవను కొనియాడారు ఇటువంటి స్వచ్ఛంధసంస్థలకు ప్రభుత్వ సహకారం యెంతేని వుండాలని చెప్పారు.

శ్రీమతి యం. పేరిందేవి సభికులను అహ్వానిస్తూ బాలవికాస్ తరగతులలో 8 నుంచి 6 సం॥లోపు బాలబాలికలకు అభినవ గేయాలూ, ఆటలు, చిన్నారి పాటలూ, కథలూ, పాట కథలూ, నాటికలు, చిత్ర లేఖనం ఆకర జ్ఞానం మొదలయిన విషయాలు నేర్పబడునని చెప్పారు. అంతే కాకుండా వారమునకు మూడు దినములు నృత్య, సంగీత తరగతులు కూడా నిర్వహింపబడుచున్నవని చెప్పారు. శని, ఆదివారాలలో పిల్లలగ్రంథాలయము, పిల్లల సాంస్కృతిక కార్యక్రమములు ఇంట్లో ఆడుకునే రకరకాల ఆటలు వుంటవని చెప్పారు.

రేడియో అక్కయ్య అన్నయ్యల ఆశీస్సులతో నడుపబడు యీ బాలవికాస తరగతులు ప్రతిదినము 10-30 నుంచి మధ్యాహ్నం 3 వరకూ జరుపబడునని కార్యదర్శి తెలియజేశారు.

వాటి సభకు పురప్రముఖులు, పిల్లలూ పలువురు వచ్చారు. బాలానందం బొమ్మల కొలువును చూచి, పిల్లలనుదీవించారు. పిల్లలనృత్యగీతాల తోనూ, వందన సమర్పణతోనూ వాటి సభ ముగిసినది.

భారత ప్రధానమంత్రి నైజీరియాపర్యటన వార్తాచిత్రం

బొంబాయి, అక్టో 12

భారత ప్రధాన మంత్రి ఇటీవలి నైజీరియా పర్యటన దృశ్యాలు అక్టోబరు 5 వ తేదీన విడుదలయిన భారత వార్తాచిత్రంలో పొందుపరచబడ్డాయి.

ఆచార్య వినోభా భావే తూర్పు పాకిస్థాన్‌లో 16 రోజులు పర్యటన ముగించి పశ్చిమ బెంగాలులో అడుగు పెట్టినప్పటి దృశ్యాలు, ఢిల్లీ విశ్వవిద్యాలయంలో గాంధీభవన స్థాపన, వన్యమృగ సంరక్షణ వారోత్సవాలకు సంబంధించిన దృశ్యాలు ఈవార్తాచిత్రములో పొందుపరచబడ్డాయి. పార్లమెంటు సభ్యులు, పత్రికా రచయితల బృందం లడఖ్ పర్యటన, ఉదకమండలంలో జరిగిన అఖిలభారత ఇరిగేషను విద్యుచ్ఛక్తి వ్యవహారాల గోష్ఠి, ఢిల్లీ పరదల దృశ్యాలుకూడా వున్నాయి. కలకత్తాలో జరిగిన భారత వైమానిక దళం షీల్డు ఆటలపోటీలు, ఢిల్లీలోఈత పోటీల దృశ్యాలు కూడా వున్నాయి

"ఏనుగులవేట"

"అడవిఏనుగులవేట" అన్న పేరుతో ఫిల్ముప్రొడిమిస్ తయారుచేసిన డాక్యుమెంటరీ చిత్రం అక్టోబరు 5 వ తేదీన దేశవ్యాప్తంగా విడుదలైంది. ఈస్ట్‌మన్ రంగు ఫిల్ములో తీసిన ఈ చిత్రం మైసూరులోని కావిని నది వడ్డున గల దట్టమైన అరణ్యాలలో ఏనుగులను పట్టుటలోదానికై జరిగే కృషి ఈ చిత్రములో వివరించబడింది. ఏనుగులను పట్టుటలోడం ఒకకళ. దానికెంతోఓర్పు, నైపుణ్యం, సంవత్సరాలతరబడి శిక్షణ కావాలి.

నేడు సాయంత్రము 6గంటలకు దార్శిహార్ సమీపములోని మాల్యాల భవనములో జరిగే కవి సమ్మేళనానికి శ్రీ అక్తార్ హుసేన్ అధ్యక్షత వహిస్తారు. శ్రీ మక్దుం మొహియుద్దీన్ ప్రభృతులు దీనిలో పాల్గొంటారు.

శుభకృత్ సం॥ ఆశ్వయుజ శు॥ పూర్ణిమ రా॥ 8-9 రేపటి రా॥ 11-45 వ॥ 1-19 మొ॥ 2-43 వరకు (శాలివాహన శకము: 21-7-1884) 18-10-1962 శనివారము

"తన పతికి భాగకల్పన మొనరింపఁడు దక్షుఁ డని మహోగ్ర పుంగోపంబున బొమలు ముడివడఁగ నవ్వనిత పలుకు మానియుండె వసుధాధీశా."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

13 అక్టోబర్ 1962

శనివారము

నేపాల్ రాజు బెదరింపులు

—[0]—

మొన్నటి దసరా పండుగనాడు నేపాల్ రాజు మహేంద్ర తమ ప్రజలకిచ్చిన సందేశము ప్రత్యేకముగా భారత దేశాన్ని బెదరించడానికి ఉద్దేశించినట్లు కనబడుచున్నది. నేపాల్ రాజరికానికి, రాజు మహేంద్ర స్థాపించిన కీలుబొమ్మ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశంలో రాజుకుంటున్న అసంతృప్తికి, సరిహద్దులలో, కొండలలో జరుగుచున్న తిరుగుబాటు చర్యలకు భారత దేశానిదే బాధ్యత అన్నట్లు మొన్నటి వరకు నేపాల్ మంత్రులు ప్రకటనలుచేసేవారు; మొన్నదసరా నాడు ఆ భావాన్ని రాజు మహేంద్ర స్వయంగా ప్రకటించినాడు. భారతదేశం తిరుగుబాటు దారులకు ప్రోత్సాహాన్నిచ్చే తన విధానాన్ని మార్చుకొనక పోయినచో పరిస్థితులు విషమించ గలవని, భారత దేశముతో నేపాల్ సంబంధాలు బెడిసిపోగలవని నేపాల్ రాజు తన విజయదశమి సందేశంలో బెదరించినాడు. ఇది చాల చిత్రమైన ప్రకటన. భారతదేశం, ప్రధాని శ్రీజవహర్లాల్ నేపాల్ తిరుగుబాటు దారులతో తమకు యెట్టి సంబంధములేదని పదేపదే ఉద్ఘాటించుట జరిగినది. భారత దేశ భూభాగాన్ని తిరుగుబాటు చర్యలకు ఉపయోగించుకొనకుండా భారత ప్రభుత్వము తగు జాగ్రత్త వహించుచున్నది. ఈ విషయము నేపాల్ రాజుకు తెలియదనికాదు. నేపాల్ రాజు కొద్ది నెలలక్రిందట భారతదేశానికి వచ్చినప్పుడు శ్రీజవహర్లాల్ నేపాల్ యెడ భారత దేశము అవలంబించు చున్న స్నేహపూర్వక విధానాన్ని విశదీకరించి చెప్పియున్నారు.

అయినప్పటికిని నేపాల్ రాజు వక్రమార్గాలకు వెళ్ళుట జరుగుచున్నది. ఇందుకు ముఖ్యమైన కారణము తులసిగిరి వంటి కరడుగట్టిన భారత వ్యతిరేకులు. నేపాలురాజు స్వయముగా యేర్పాటుచేసిన మంత్రి మండలిలో భారతదేశములో దృఢమైన స్నేహసంబంధాలను యేర్పరచుకోవాలని. తిరుగుబాటు దారులకు భారతదేశపు సానుభూతి, సహాయము లేదని భావించేవారి మాట చెల్లుట లేదు; ఇటీవల నేపాలు మంత్రి మండలిలో వచ్చిన మార్పులు యీ విషయాన్నే సూచించుచున్నవి. నేపాలురాజు మొదట వేసిన ఒక తప్పటడుగును సమర్థించు కొనుటకు మరికొన్ని తప్పటడుగులు వేయుట జరుగుచున్నది. ప్రజలచే రాజ్యాంగబద్ధముగా యెన్నుకొనబడిన ప్రభుత్వాన్ని రద్దుకావించుట నేపాలురాజు చేసిన మొదటి తప్పుపని. తరువాత ప్రజాస్వామ్యము తమదేశానికి పనికిరాదని ప్రజాభిమానములేనికొందరు అనామకులతో మంత్రి మండలిని యేర్పాటు చేయుట మరొక పొరపాటు. వెనుకటి యే రాణాల నిరంకుశ పాలనకు వ్యతిరేకముగా ప్రజలు తిరుగుబాటు జరిపిసారో తిరిగి అటువంటి మంత్రుల నిరంకుశ పాలననే నేపాలురాజు ప్రవేశపెట్టుట విచారకరమైన విషయము. వీటన్నింటి పరిణామముగా నేపాలు ప్రజలలో బయలుదేరిన తిరుగుబాటుకు భారత దేశము కారణమని నిందించుటలో విజ్ఞత ప్రదర్శిత మగుటలేదు.

నేపాలురాజు దసరా సందేశానికి రెండురోజుల ముందు కమ్యూనిస్టు చైనా విదేశాంగ మంత్రి నేపాలును దురాక్రమణ నుండి రక్షించడానికి తాము సిద్ధమని తొడలు చరచినాడు; కమ్యూనిస్టు చైనా సామ్రాజ్యవాదుల యీ ధృతరాష్ట్ర కౌగిలియొక్క అంతరార్థము నేపాలురాజుకు తెలియక పోవడము విచిత్రగానున్నది. కమ్యూనిస్టు చైనా యుద్ధోన్మాదులు నేపాలు చేయుచున్న స్నేహముతోడేలు, మేక స్నేహమువలె నున్నది. నేపాలురాజు ప్రమాదము ముంచుక రాకముందే పరిస్థితుల తీవ్రతను గుర్తించి భారతదేశముతో సత్సంబంధాలను యేర్పరచు కోగలరని ఆశించుచున్నాము. భారత దేశము కంటె మించిన శేయోభిలాషి నేపాలుకు మరేదేశము కాదని నిస్సందేహముగా చెప్పవచ్చును.

సోవియట్లు పూర్వపు వాగ్దానాలు

ఉల్లంఘిస్తున్నారని అమెరికా ఆరోపణ

జెనీవా, అక్టో 12

అణ్వాయుధ పరీక్షల నిషేధ ఒడంబడిక జరగకుండా తప్పించుకోవాలని సోవియట్లు తమ శాస్త్రవేత్తలు చెప్పిన విషయాలనే ఆలక్ష్యం చేస్తున్నారని అమెరికా ఆరోపిస్తున్నది.

ముగ్గురు సభ్యులతో కూడిన అణ్వాయుధ నిషేధ ఉపసంఘం మంగళ వారమువాడు సమావేశమైనప్పుడు రాయబారి ఛార్లెస్ సి స్టీల్ మాట్లాడుతూ ఇలా అన్నారు: "అణ్వాయుధ నిషేధ కంట్రోలు సమస్యలపై అధికారిక్యా పని చేస్తున్న సోవియట్ శాస్త్రవేత్తలు చివరచెప్పిన మాటలు రికార్డు అయి ఉన్నాయి అంతర్జాతీయ కంట్రోలు విధానానికి ఆయా ప్రదేశాలలో విధిగా తనిఖీ చేయడానికి సోవియటు యూనియన్ నిరాకరించడం వారి మాటలకు కేవలము విరుద్ధంగా ఉన్నది.

"అణ్వాయుధ పరీక్షల నిషేధ సంధి సందర్భంగా ఎటువంటి అంతర్జాతీయ తనిఖీని అంగీకరించరాదని అనామక రాజకీయ కారణాల చేత సోవియట్ యూనియన్ నిశ్చయించుకున్నది.

"కొన్ని విస్పష్ట సందర్భాలలో ఆయా ప్రదేశాలలో విధిగా తనిఖీ జరగడం చాలా ముఖ్యమని ఈ ప్రతిపాదన చేసిన ఎనిమిది రాజ్యాల విస్పష్ట భావాన్ని తికమకలు చేయాలని కూడా సోవియటు యూనియన్ చేస్తున్న ప్రయత్నాలకు కూడా ఈ సోవియటు వైఖరే కారణం".

తర్వాత సోవియటు శాస్త్రవేత్తలు పాశ్చాత్యశాస్త్రవేత్తలు కలిసి మాట్లాడుకున్న సమావేశాలలో సోవియటు శాస్త్రవేత్తలు తెల్పిన నిర్ణయాలను శ్రీ స్టీల్ ఉదాహరించారు.

ఆహార కల్తీని, ధరల పెరుగుదలను అరికట్టండి

రైసుమిల్లర్లకు రాష్ట్రమంత్రుల ఉద్బోధ

(గోలకొండపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టో 12

వ్యాపారస్తులు ఆహారకల్తీని నిరోధించి, ధరలపెరుగుదలను అరికట్టడానికి కృషిచేయాలనీ యీనెల 11 వ తేదీ ఉదయము జరిగిన కృష్ణా జిల్లా రైసు అండ్ ఆయిల్ మిల్లర్ల సంఘం వారు ఇక్కడ నిర్మించిన నూతన భవనాల ప్రారంభోత్సవసభలో ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ మిల్లర్లకు విజ్ఞప్తిచేశారు.

ఈ సభకు కార్మిక రవాణా శాఖల మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి అధ్యక్షత వహించారు

శ్రీ శివరామప్రసాద్ ఈ సందర్భముగా మాట్లాడుతూ కృష్ణాజిల్లా రైస్ మిల్లర్లు ఆహార కల్తీ నిరోధానికి కృషిచేసి జిల్లాకు ఖ్యాతి చేకూర్చాలి అన్నారు. తాను విజయవాడలో ఆస్పత్రినిర్మాణానికి, వైద్యశాలాల ఏర్పాటుకు కృషి చేస్తున్నానని వివరించారు.

అంతకుముందు అతిథి భవనాలను ప్రారంభించారు.

శ్రీ గురుమూర్తిమాట్లాడుతూమిల్లర్లు ధాన్యాన్ని కొని నిల్వవుంచడము ద్వారా ధరల పెరుగుదలకు కారణం అవుతున్నదనే అపవాదు వున్నదనీ దానిని తొలగించుకోవాలనీ చెప్పారు. లాభాలు త్వరగానూ, అందరికీ వచ్చేటట్లుగా సంఘము తోడ్పడాలని శ్రీ గురుమూర్తి చెప్పారు.

రైసుమిల్లర్లు ఈ వభవాన్ని తమ ఉపయోగముతో బాటు ఇతరులకు కూడా ఇవ్వాలని ఆయన సూచించారు.

ఆహార కల్తీని మానెలలోనూ, ధాన్యం, బియ్యంలలోనూ లేకుండా చూడాలని ఇతర రాష్ట్రాలకు కూడా ధాన్యంసరఫరా చేసి కృష్ణాజిల్లా ఎంతో దేశసేవ చేస్తున్నదని శ్రీ గురుమూర్తి అన్నారు.

సంఘ కార్యదర్శి శ్రీ పొట్లూరి గోపాలకృష్ణయ్య మంత్రులకుస్వాగత పత్రాన్ని సమర్పించారు.

శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి.ఎస్. రాజు మాట్లాడుతూ విజయవాడ వర్తకులు ప్రజాసేవాతత్పరులని ప్రశంసించారు.

శాసన మండలి సభ్యుడు డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావు, మల్లెల శ్రీ రామమూర్తి, యడ్లనపూడి రామబ్రహ్మం, బచ్చు వెంకటేశ్వర్లు, కొల్లివెంకటేశ్వరరావు, అడుసుమిల్లి సుబ్బారావు, అన్నవరపు సుబ్బారావు గుప్త ప్రభృతులు ప్రసంగించారు.

విజయవాడలో 8 కలరా మరణాలు

విజయవాడ, అక్టో 12

విజయవాడలో కలరా వ్యాధి ఉధృతముగా ఉన్నది. దాని నిరోధానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లుగా ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ వై శివరామప్రసాద్ చెప్పారు. ఇంతవరకూ శనివారం ఈ వ్యాధి 8 మందిని అయినా బలిగొని ఉంటుందని తెలుస్తున్నది. 15మంది తగిలింది అంటున్నారు-

ఇదిగాక, మళూరి, శామర్లు, పైపాయిడ్ మొదలైన అంటువ్యాధులు కూడా పట్టణంనిండా వ్యాపించి వున్నాయి-

(స్వ. వి.)

పత్రికా ప్రతినిధులకు రాష్ట్ర గవర్నర్ ఆల్పాహార విందు

హైద్రాబాద్, అక్టో 12

రాష్ట్ర గవర్నర్ జనరల్ ఎస్. యం. శ్రీనగేష్ నిన్న సాయంత్రం స్థానిక పత్రికా సంపాదకులకు వివిధ పత్రికల ప్రతినిధులకు అల్పాహారవిందు చేశారు. గవర్నర్ శ్రీనగేష్ గవర్నర్ పదవిని స్వీకరించిన తర్వాత పత్రికా ప్రతినిధులను, సంపాదకులను కలుసుకొని వారిని పరిచయం చేసుకొనుటకై ఆయన ఒక సమావేశాన్ని యేర్పాటు చేశారు. అల్పాహారవిందు సందర్భంలో జరిగినయిష్టాగోష్ఠి సమావేశంలో గవర్నర్ 45నిముషాలపాటు విలేఖరులతో గడిపారు,

విందు అనంతరం రాష్ట్రసమాచార పౌర సంబంధాలశాఖ డైరెక్టరు శ్రీ నరేంద్ర లూథర్ పత్రికా విలేఖరులను పత్రికా సంపాదకులను గవర్నర్ ఎస్. యం. నగేష్‌కు పరిచయము చేశారు.

కీ॥ శే॥ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రిగారి జయంతి

వామారు, అక్టోబరు 12

శ్రీకోగంటి దుర్గామల్లిశార్దూలరావు ఇలా వ్రాస్తున్నారు. అక్టోబర్ 18వ తేదీన కీ॥ శే॥ కవి సార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి 87వ జన్మదినోత్సవమును యావదాంధ్ర దేశమున జరపాలని యాంధ్ర మహాజనులకు విన్నవిస్తున్నాను.

వరంగల్‌లో విస్తృత ఖాదీభాండార్

శ్రీ స్వామి రామానందతీర్థచే ప్రారంభోత్సవం

(మా విలేఖరి)

వరంగల్, అక్టోబర్ 12

మానవునిలోని పాపాన్ని పరిహరింప చేయటానికే కృషి చేయాలకాని పాపి అని తోటిమానవునిని పరిహసించటము పాపానికే హేతువౌతుందని హైద్రాబాదు ఖాదీసమితి అధ్యక్షులు శ్రీస్వామిరామానందతీర్థ ముఖరం జాహిరోడ్డులో విస్తృతీకరించబడిన ఖాదీభండార్‌ను యీనెల 8న (విజయదశమినాడు) ప్రారంభోత్సవముచేస్తూ అన్నారు.

స్వామిజీ ఇచటికిరాగానే శ్రీయుతులు ఇ. మధుసూదనరావు ఎం. పి. బి. రంగనాయకులు శా॥ కాం॥ అధ్యక్షులు యం. యన్. రంగాచార్యా, చెరుకు కాంతయ్య (మాజీ పురపాలక సంఘాధ్యక్షులు). రాయికారపు వెంకటేశ్వర్లు (ఆర్యసమాజ అధ్యక్షులు) తదితర ప్రముఖులు మాలుదండలువేసి స్వాగతము చెప్పారు.

శ్రీ కృష్ణమూర్తిగారు స్వామిజీకి హారంవేసి ప్రారంభించవలసినదిగా స్వామిజీని అహ్వానించారు.

స్వామిజీ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.

స్వామిజీవెంట హైద్రాబాద్ ఖాదీ సమితి కార్యదర్శి శ్రీ డి. వి. పవ్ గ్రేకర్ కూడా ఉన్నారు.

స్వామిజీ తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు.

మహాత్మాగాంధీ జయంతికి ఖాదీకి సమీప్య సంబంధము ఉంది. ముఖ్యముగా ఈరోజు విజయదశమికూడా కలసిరావటము మరింత పవిత్రతను చేకూర్చింది. హైద్రాబాద్ ఖాదీసమితి క్రింద మొదట్లో ఒకకోటి రూపాయిల ఖాదీ ఉత్పత్తి అయితే ఎక్కువగానే ఉండేది. కాని ఈపరిస్థితి నేడుమారింది ప్రజలు ఆదరించి ఆచరణలో పెట్టిన కారణముగా పరిణోట్లవరకూ పెరిగింది. అలాగే తెలంగాణాలో అయిదారు లక్షలవరకూ ఉత్పత్తి ఉన్న ఖాదీ అనతి కాలములోనే కోటికి మించి రూపాయలకాలని ఆశించారు.

మహాత్ముడు ధర్మసంస్థాపనకొరకు ఉద్భవించిన మహీషి ఆయన భగవత్ సాక్షాత్కారాన్ని మానవులలోనే సందర్శించ గలిగారు. తోటిమానవున్ని సహనముతో చూడలేని మానవాళికి కొత్త ధనాన్ని అందించారు మహాత్ముడు, శాంతి, సత్య, అహింసలను ప్రసాదించాడు అదే నేడు యావత్ ప్రపంచములోని మానవాళి మనుగడకు శ్రేయచూపింది. రాజాజీ ఆదర్శాలు వేరైనా మన పక్షముగా శాంతిదూతగా విదేశాలకు వెళ్ళారు. వెల్తూ అన్నిమాటలు భారతీయుల ఆధ్యాత్మికతకు నిదర్శనం. కృషి చేయటము మనవంతు అది విజయము కావటము భగవదేచ్ఛ. అదంతా భగవదర్పితం అన్నారు రాజాజీ, ఆణుబాంబులయుద్ధజ్వాలలకు బలిగానున్న ప్రపంచానికి మహాత్ముని శాంతి సందేశాన్ని రాజాజీ పాశ్చాత్యులకు అందించి సఫలాకృతులౌతారని తాము ఆశిస్తున్నట్లు స్వామిజీ అన్నారు.

మహాత్ముని ప్రవచనాలతో దేశం సౌభాగ్యవంతము అవుతుంది. దేశంలోని నిరుద్యోగతను, దారిద్ర్యాన్ని పారద్రోలటానికి కుటీర పరిశ్రమల సముద్ధరణ జరుగాలి. మహాత్ముని సూచనలకు నేటి ప్రజాళికలకు ఎక్కడా పొంతనలేదు. సామ్యవాద సమసమాజ నిర్మాణానికి ఒక్క పరిపాలనా వికేంద్రీకరణే పరిష్కారం. ఆర్థిక వికేంద్రీకరణకూడా అవసరం అని స్వామిజీ అన్నారు.

శ్రీ కృష్ణమూర్తి ధన్యవాదాలర్పించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి జన్మదినోత్సవము

పామర్రు అక్టోబరు 12

భారతీసమితి ఆధ్వర్యమున ఇటీవల శ్రీ దత్తాత్రేయ విద్యాలయములో శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి జన్మదినోత్సవము జరిగింది. సభకు శ్రీ కోగంటి దుర్గామల్లిశార్దూలరావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు టి. వీరాంజనేయులు, వాగంటి శరభయ్య, శ్రీ విశ్వనాథంగారి దేశసేవను కొనియాడారు.

...—

పురపాలక శాఖా మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య గృహనిర్మాణ శాఖ మంత్రిల సమావేశములో పాల్గొనదానికై అక్టోబరు 18 వ తేదీ సాయంత్రం 6.45 గంటలకు విమానములో హైలుదేరి ఢిల్లీకి వెళతారు. ఆయన 28 వ తేదీ ఉదయం 5-40 గంటలకు హైద్రాబాదుకుతిరిగివస్తారు.

సింగరేణి కాలరీల మజ్దూర్ సంఘం శాఖ

అక్టోబర్ 26న ప్రారంభోత్సవం

(స్వ. వి.)

ఖమ్మం, అక్టో 12

అక్టోబరు 2వ గాంధీ జయంతి పవిత్ర దినోత్సవం నాడు కొత్తగూడెంలో సింగరేణి కాలరీల మజ్దూర్ సంఘం యొక్క ప్రాంతి కార్యాలయానికి ఖమ్మం జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీయుతులు జలగం వెంగళ రావు గారు ప్రారంభోత్సవం జరిపారు. సుమారు 500 మంది మజ్దూర్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ కోట పున్నయ్య గారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ వెంగళ రావు గారు తమ సందేశంలో కాలరీస్ మజ్దూర్ సంఘంలో విరివిగా సభ్యులు చేరి సంఘాన్ని పటిష్టం చేయవలసిందిగా కోరారు.

శ్రీయుతులు కోట పున్నయ్య, సంచా వెంకటేశం, కె. యస్, దావ్ వి. ఆర్. కె. శర్మ గారలు ప్రసంగించారు.

సబర్బన్ లోకల్ బండ్ల రద్దు

సికింద్రాబాదు, అక్టో 12

సెప్టెంబరు 26వ ఫుల్ నుమా వైపు నుండి మేడ్చల్‌కు వెళ్ళు మొదటి లోకల్ ట్రెయిన్ ముందు కారణం తెలపకనే రద్దు చేయబడుటచే వందలాది ప్రయాణీకులకు యిబ్బంది కలిగినది. విచారిలుగ సంపా బాదులో యింజన్ అలంకరణ కొరకై సరాలంలో బయలుదేరు లేక పోయిందని, అట్లే లాలా గూడలో ఇంజను అలంకరణ వలన మరియొక లోకల్ ట్రెయిన్ సరాలంలో రాలేక పోయిందని సమాచార మివ్వబడినది. సికింద్రాబాదు నుండి మేడ్చలుకు ఉదయం 7 గంటలకు వెళ్ళు ప్రయాణీకులు 9 గంటల వరకు ప్లాటు ఫారం మీద నిలబడిపోయిరి.

అంతకు ముందు వారంలో ఫుల్ నుమా నుండి మేడ్చల్ వైపు వెళ్ళవలసిన బండి కాచిగూడ స్టేషనుకు ఆలస్యంగా చేరుటచే కాచిగూడ స్టేషను నుండియే బండి తరలించుటచే యీ విషయం తెలియక, మలక పేట నుండి ఉందానగర్ స్టేషనుల వరకు ప్రయాణీకులు నిలబడి పోయిరి. తర్వాత వచ్చే బొలారం లోకల్ ఎక్కి మేడ్చలు అని భావించారు గాని సికింద్రాబాదులో అది బొలారం వరకే అని మేడ్చలుది కాచిగూడ స్టేషను నుండియే మరలించామనియు రైల్వే అధికారులు తెలుపుట చేత మధ్యాహ్నము రెండు గంటల వరకు వేచియుండవలసి వచ్చినది. ప్రయాణీకులకు మొదటి మండియు యీ సంరక్షణ లైనులో గుర్తుచుచున్న యిబ్బందులకు జ్ఞకారణము, మేడ్చల్ లోకలుకు సాధనిక లోర్డు లేక పోవడం ప్రయాణీకులకు తెలియ పరచకనే ట్రెయినులు రద్దు పరచడం అని తెలియ వస్తున్నది.

దుబ్బాకలోమధ్యాహ్నభోజనం

నిజామాబాదు, అక్టో 12

ఈ నెల 1వ తేదీన దుబ్బాక ప్రాథమిక పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజన ప్రారంభోత్సవము సమితి ప్రెసిడెంట్ శ్రీ టి సుదర్శన్ రావు గారిచే జరుప బడినది పంచాయతీ, ప్రెసిడెంట్ శ్రీ ఎ. లక్ష్మీకాంత రెడ్డి గారు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొని కార్యక్రమమును విజయవంతము చేశారు.

బినోలలో

నిజామాబాద్ జిల్లా నవీపేట బ్లాకునకు చెందిన ప్రభుత్వ జూనియర్ బేసిక్ పాఠశాలలో అక్టోబరు మొదటి తేదీన కేర్ సంస్థ సహకారంతో విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజన ఏర్పాటునకు శ్రీ వడ్ల కిష్టన్న పంచాయతీ ప్రెసిడెంటు గారిచే ప్రారంభోత్సవం చేయబడినది.

ఈ పథకం నిర్వహణకుగాను పాఠశాల కమిటీ యేర్పాటు చేయబడినది.

కోఆపరేటివ్ లాజర్ సైజ్ సొసైటీ నూతన కార్యవర్గం

దేవరకొండ, అక్టో 12

గత నెల 30 న శ్రీలక్ష్మీనరసింహారెడ్డి అధ్యక్షతన కో.ఆ.లాజర్ సొసైటి మహాసభ యిటీవల జరిగినది శ్రీ రాఘవరెడ్డి సెక్రటరీ-వార్షిక నివేదిక మరియు బడ్జెట్ (1962-63) చదివి వినిపించిరి. ఏకగ్రీవముగా అవి అంగీకరించబడెను. 1962-63 కొరకు. యీ క్రింది ప్రకారము ఎన్నికలు జరిగినవి శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి అధ్యక్షులు, శ్రీ కొండలురావు ఉపాధ్యక్షులు, సభ్యులు: శ్రీరంగారెడ్డి, శ్రీరంగారావు, పగిడిమర్రి మల్లప్ప, శాడెము బుచ్చాలు, రామచంద్రము. ఈసొసైటి పెట్టుబడి 26 వేలు. అందులో గవర్నమెంటు వాటాధము 10వేలువున్నది. 10 సంవత్సరముల మువాఫా ఖర్చులు పోగా 10 వేల రూపాయలు వచ్చినవి యిప్పటికి యీ సైటి అభివృద్ధిచాలా కొనియాడ తగినది. తర్వాత శ్రీ కొండలురావు శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి ఉపన్యసిస్తూ సభలో పాల్గొన్నవారికి కృతజ్ఞత తెల్పిరి.

మంగాపూర్‌లో గ్రామసహాయకులకు శిక్షణ

కరీంనగర్, అక్టో 12

అప్పన్నపేట పంచాయతీ సమితి ఆధ్వర్యాన (ఇక్కడికి 80 మైళ్ళ దూరంలో వున్న) మంగాపూర్‌లో యేర్పాటుచేయబడ్డ గ్రామ సహాయకుల శిక్షణ శిబిరాన్ని శ్రీయం. రామరెడ్డి గత నెల 28 న ప్రారంభించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ యం. వాసుదేవరెడ్డి (సర్ పంచ్) అధ్యక్షత వహించారు. 8 రోజుల పాటు యీ శిబిరం నిర్వహించబడినది. ఈ శిబిరంలో వివిధ గ్రామాలకు చెందిన 50 మంది శిక్షణ పొందారు.

శిబిరం ఆధ్వర్యాన జరిగిన సభలో రాష్ట్ర మంత్రి శ్రీ పశ్చంరాజు మృతికి సంతాపం తెలుపబడినది. జిల్లా పౌర సంబంధాలశాఖాధికారి శ్రీ ఎం. వెంకటనారాయణ సభలో ప్రసంగించారు.

శిబిర విద్యార్థులకు సోషల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎన్. నారాయణరావు శిబిరం లక్ష్యాలను వివరించారు. వ్యవసాయం సహకార, పశుసంవర్ధన శాఖల విస్తరణాధికారులు శిబిరంలో జరిగిన గోష్ఠి సదస్సులలో పాల్గొని ఆయా అంశాలను విద్యార్థులకు విపులముగా చెప్పారు. శిబిరం నిర్వహించిన కాలంలో సమాచార పౌరసంబంధాశాఖ ఆధ్వర్యాన ఫిలిం ప్రదర్శనలు జరిగాయి.

గురజాడ రాఘవశర్మకు సన్మానము

బందరు, అక్టో 12

8-10-62 బందరు శ్రీ నాగేశ్వర స్వామివారి ఆలయమున ఆచార్య వీరగళి లక్ష్మీకాంతం పంతులు ఎం. ఎ, అధ్యక్షతను రాఘవశర్మగారిసన్మానం జరిగినది.

మంగళవాద్య వేదఘోషలతో కార్యక్రమము మొదలైనది. సన్మాన సంఘ కార్యదర్శి అవటవల్లి హన్మంతరావు సన్మానపత్రం చదువుతూ రాఘవశర్మ లోకమెరిగినదేశభక్తులు జ్యోతిశ్శాస్త్రజ్ఞ పండితులు. ఆస్తికశిఖామణులు. కవిశేఖరులు, చక్కనివిమర్శకులు సరస్వతీ ప్రసన్నులగు బృందావన పౌరులు రాఘవశర్మ సన్మానము చేయుట మన కర్తవ్యమని అన్నారు వాయుడువాగేశ్వరరావుగారుమాట్లాడుతూ రాఘవశర్మ నిరాడంబరుడు గొప్పరాజకీయవేత్త; జ్యోతిశ్శాస్త్రం వాస్తుశాస్త్రము పుచితముగా ఎంతో మందికి తెబుతూవుండేవారు. కవికిఓపిక వుండాలని వారి కవిత్వము వారి కంఠధ్వని సూతన శోభను చేకూరుతుంది.

సన్మాలగోపాలరావు పురపాలక సంఘాధ్యక్షులు రాఘవశర్మగారిని తెలియనివారు ఎవరు వుండరని అన్నిరంగాలలో వారికి పరిచయం వున్నదని ఎప్పుడో జరగవలసిన సన్మానము ఈ నాడు జరగడం ముదావహం- వారి వయస్సు 64 సంవత్సరాలు రాఘవశర్మగారికి సన్మాన సంఘము తరపున 64 వందలు సమర్పించినవారు- యింకా యివ్వవలసినవారు చాలామంది వాగ్దానాలు చేసినారని 10వేల వరకు డబ్బు రావచ్చునని ఆశిస్తున్నామని ఆహ్వాన సంఘాధ్యక్షులు వై. ఎస్. నారాయణగారు తెలియజేసినారు. రాఘవశర్మగారిని చాలా మంది మిత్రులు పూలమాలలతో ముంచెత్తినారు. అనేకమంది మిత్రులు సూతన వస్త్రాలు సమర్పించినారు- వారి గుణగణాల గూర్చి అనేక మంది పెద్దలు కవులు పువన్యసించిరి- రాఘవశర్మగారు పాకు అనేక మంది మిత్రులు పెద్దలు సహాయంచేసినారని. వారికి నా హృదయపూర్వక వందనములని వచ్చిన పండితులకు పెద్దలకు సూతన వస్త్రములు రాఘవశర్మగారు యిచ్చిరి- అధ్యక్షులు వీరగళి లక్ష్మీకాంతంగారు మాట్లాడు

అరుణ

స్త్రీల ఆరోగ్యపరిరక్షణకు

ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ సికింద్రాబాద్

ప్రకటన

పరోక్షనీదేవి హాలులో 18-10-62 తేదీన ప్రదర్శించబడనున్న శ్రీ రామాంజనేయ యుద్ధం నాటకం అనివార్య కారణములవల్ల నిలిపివేయబడినదని గమనించగలరు. ఈ అసౌకర్యమునకు విచారించుచున్నాము.

మేనేజిమెంటు

స్వాధీనముతో

అమ్మకము

సికింద్రాబాద్ చిల్కలగూడలో నెంబరు 11-4-848 నుండి 850 వరకు 2 మల్లిలతోగల ఇల్లు కేంద్ర ప్రదేశమున నల్లా, లైటు, ఇతర అన్ని సౌకర్యములుగలది అమ్మకమునకు గలదు. ప్రతిరోజు ఉ: 8-0 నుండి 8-0 మరియు సాయంత్రం 5 నుండి 6½ గంటల మధ్యన తనిఖీ చేసుకోవచ్చును. కొనదలచినవారు సంప్రదించండి:-

మహమ్మద్ నసీరుల్లాఖాన్

ప్రొప్రయిటర్:

నసీర్ వాచ్ కంపెని

మోజంజాహీమార్కెట్

హైద్రాబాద్

మీ వాచీల నమ్మకముగా రిపేరు చేయబడును.

ప్లాట్ అమ్మకం

మంగళ్‌పేటలో మహబూబ్ మాన్‌షన్ పశ్చిమ గేటుకు ఎదురుగావున్న ఇంటి ప్లాట్ అమ్మకమునకు గలదు.

సంప్రదించండి:-

ఎస్. ఎమ్. జిలాని

C/o ఆంధ్రప్రదేశ్ స్విమ్మింగ్ అసోసియేషన్

క్లాక్‌టవర్, ఫతేమైదాన్

ఫోన్: 82812.

ఆకాశవాణి

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

అక్టోబర్ 14 ఆదివారము

ఉ: 6.30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ [విజయవాడ నుండి రిలే], 7-30 అమర నాథ్, 7-45 వి. యు. రాజార్కర్: ఖయాల్ రికార్డ్స్. సరహది: తబ్లా. 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్ట్యూస్, 8.35 సుబ్బ సంగీత్, 8-45 పిల్లలకు పాటలు. 9-00 బచ్చోంకేలియే. 9-30 వ్రి సార సమాప్తి.

మ: 12-30 చిత్ర జగత్, 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, 2-10 ఉ-వా, 2-30 బాలవిహారం పిల్లల కార్యక్రమము, 3-00 తరుణ భారతి (విజయవాడ నుండి రిలే), 4-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వ్రికటనలు, 6-05 ప్రాంతీయవార్తలు. 6-15 నగరవాణి, 7-00 తె-వా, 7-15 లేగం అఖ్తార్: ఘజల్, 7-30 వాద్య బృందము, 8-00 చిత్రసీమ, 8-30 వి.యు రాజార్కర్: ఖయాల్, 9-00 ఆం-వా. 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 కమలా దేవి ధన్‌శ్రీ ఘజల్. 11-00 వి.యు.రాజార్కర్ ఖయాల్, 10-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

69.42 మీ (8655 కిలోసై)

ఉ: 1-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎ వలె, 8.30 పప్పు సోమేశ్వరరావు: వీణ వి. ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగం, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతము, 3-30 హైద్రాబాద్ ఎ వలె, 4-00 వ్రిసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-15 రాగలహరి: శహన, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-00 పంచ మనోహరి సమర్పణ: వి.కుప్పుస్వామి. 10-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని, 6-55 ప్రసాదరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ. 7-30 అమరవాణి సంస్కృత కార్యక్రమం [హైద్రాబాద్ నుండి రిలే], 7-45 త్యాగరాజ కృతి సమాన్నాయం: రాధ, జయలక్ష్మి. 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి పిల్లల కార్యక్రమము, 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 శుభవేళ్వర మిశ్రా వయోలిన్, 1-00 గాత్ర సంగీతము, 1-30 లలిత సంగీతం, 1-50 తె-వా. 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 తరుణభారతి, 4-00 వాతావరణ సూచన, వ్రిసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 కల్పలత- శ్రోతలుకోరిన పాటలు, 8-00 సంగీత కచేరి. 9.00 ఆం-వా, 9-15 లలిత సంగీతం, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 గాత్రసంగీతం, 10-15 ప్రార్థన: వివిధ మతములకు చెందిన ప్రార్థన. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

అమ్మకమునకు

అహమద్ నగర్‌లో పక్కాఇల్లు నెం: 10-5-114 రు. 15000/- లేక దగ్గర ఖరీదుకు అమ్మకమునకు గలదు. కమీషన్ లేదు. ఒక వరండా, 4గదులు, స్నానాలగది, వంటగది ప్రత్యేకము. అన్నివిధములైన అధునాతన సౌకర్యములు గలవు.

సంప్రదించండి: ఫోన్: 85079

మీకు కావలసిన

బోల్ట్లు, నట్లు, రివెట్స్ కొనుక

తయారుచేయువారు

ఇండియన్ స్టీల్ & వైర్ ప్రొడక్ట్సు లిమిటెడ్

శాతానగర్ డబ్ల్యు. పి. మార్కు

సంప్రదించండి: డిస్ట్రిబ్యూటర్స్:

KANTILAL & BROTHERS

అన్నివిధములైన బోల్ట్‌నట్స్, వైర్ నైల్స్ క్యాప్ స్క్రూలు, సాకెట్ స్క్రూలు. వాషర్స్ మొదలగువాటికి స్టాకిస్టులు కూడా

150, Narayan Dhuru St., Bombay-3, Phone: 322759.

ప్రభుత్వోద్యోగులకు సదవకాశం

16 ప్లాట్లు గొప్పవేలం అమ్మకం

తిందాతిప్పాష్ ఫ్యాక్టరీ రోడ్డులో అంబర్‌పేటవద్ద నూర్‌మహాల్ టాకీసు వెనుక 300 నుండి 600 చ. గ. 16 ప్లాట్లు హాచిగూడ ప్లేషన్ వెనుకగల వాటిని 14-10-1962 ఉ: 9-30 గం: వేలం వేయబడును.

ఆంధ్రప్రదేశ్ ఆక్షనీర్స్

ఇసామియాబజార్.

ఖాళీస్థలాలలో ఆక్రమణదార్ల తొలగింపు

కమీషనర్ చర్యలుతీసుకోవాలని

కార్పొరేషన్ సమావేశతీర్మానం

హైద్రాబాద్, అక్టోబర్ 13

అనుమతి లేకుండా నిర్మించబడ్డ పూరిగుడిసెలను తొలగించుటకై కార్పొరేషన్ కమీషనర్ అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక తీర్మానాన్ని శ్రీసయ్యద్ షంసుద్దీన్ (కార్పొరేటర్) ఈనెల 10న జరిగిన నగరమునిసిపల్ కార్పొరేషన్ సమావేశములో ప్రవేశపెట్టారు మునిసిపల్ ఖాళీస్థలాలను అక్రమముగా ఆక్రమించుటకు యెలాంటి అవకాశం లేకుండా చేయాలని సమావేశములో తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ఆయన అన్నారు. కులశం పురప్రాంత పరిస్థితులను ఉదాహరణగా చెబుతూ ఆక్రమణదార్లను తొలగించే సమయంలో అవాంఛనీయపరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు తగుచర్య తీసుకోవాలని శ్రీ సయ్యద్ షంసుద్దీన్ చెప్పారు.

కార్పొరేషన్ స్థాయీసంఘ సమావేశాలు

గతసెప్టెంబర్ నెలలో మునిసిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘ సభ్యులు 6పర్యాయములు సమావేశాలు జరిపి 70 తీర్మానాలను చేశారు. శ్రీ బన్సీలాల్ గుప్తపీఠికి అధ్యక్షతవహించారు.

కందస్వామి మార్కెట్‌లో కొత్తగానిర్మించబడ్డ మాంసపు దుకాణాలకు ఇస్మామియా బజారులోని చేపలు మాంసము, కోడిగుడ్లు అమ్మే దుకాణాలకు కార్పొరేషన్ స్థాయీసంఘము అద్దెను నిర్ణయించింది. పాతిబండ మార్కెట్‌కు స్థలాన్నిమంజూరు చేసింది. కావులలోని నీటి లెవెల్‌ను పెంచేకార్యక్రమము పూర్తిచేయుటకు మరో మాసము వ్యవధి ఇవ్వబడినది. నికింద్రాబాదు డివిజన్‌లో నీటియెద్దడి యేర్పడ్డ ప్రాంతాలకు లారీలద్వారా త్రాగే మంచినీటి సరఫరా సౌకర్యం కల్పించుటకు మునిసిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘం నిశ్చయించింది. పబ్లిక్ గార్డెన్స్ గేటుకు యెదురుగా ఉన్న ట్రాఫిక్ జంక్షనులో ఏర్పాటు చేయబడే సర్దార్ వల్లభాయ్‌పటేల్ శిలావిగ్రహంచుట్టూ తోడ్పూర్ రాయి పరచుటకై కంటాక్టు ఇవ్వాలన్న ప్రతిపాదనను స్థాయీసంఘం ఆమోదించింది. ప్రజలకొరకు కార్పొరేషన్ నిర్మించతలచిన ప్రాజెక్టుల విషయములో రాష్ట్రప్రాంతీయ సంఘము తెలిపిన సూచలను పరిశీలించుటకై ఒక ఉపసంఘాన్ని స్థాయీసంఘము నియమించింది.

ప్రాంతీయసంఘం క్రిందటి నెలలో కొన్ని అభివృద్ధి పనులకు సంబంధించిన కార్యక్రమాలమంజూరుచేసింది. రూ. 1,86,904లు మొత్తము విలువగల కంట్రాక్టులు, స్కీములుమంజూరు చేయబడ్డాయి. కోర్టు ఇన్‌స్పెక్టరు పదవి గ్రేడు పెంపుచేయబడినది. గౌరవ లెప్రలాజిస్టు పదవి కాల పరిమితి మరో సంవత్సరముపాటు పొడిగించబడినది.

చౌకదుకాణాల మూసివేత ప్రతిపాదనను విరమించుకొని దానిని మార్కెట్లు లైసెన్సు కమిటీ పరిశీలనకు పంపుటకు నిశ్చయించబడినది.

అతివృష్టి బాధితులకు నివేశన స్థలాలు

అతివృష్టి బాధితులకు సహాయము చేయుటకై మునిసిపల్ కార్పొరేషన్ తీసుకొన్న చర్యలపై స్థాయీసంఘ సభ్యులు జరిపారు. వర్షాలవల్ల నష్టపడ్డ బాధితులకు పోరంబోకు తదితర ప్రభుత్వ ఖాళీస్థలాలను నివేశన స్థలాలుగా ఇవ్వడానికి స్థాయీసంఘ సభ్యులు నిశ్చయించారు.

'గుంపుల' లో రవీంద్ర గ్రంథాలయం ప్రారంభం

సుల్తానాబాద్, అక్టో 12

కరీంనగరం జిల్లా సుల్తానాబాద్ తాలూకాలో గుంపుల గ్రామమందు అక్టోబర్ 2 వ గాంధీ జయంతి శుభ సమయమున "రవీంద్ర గ్రంథాలయ" ప్రారంభోత్సవము శ్రీ యం. మనోహర్ రెడ్డి సమితి యువక మండలిఅధ్యక్షులవారు జ్యోతి వెలిగించి ప్రారంభించిరి. ప్రారంభోత్సవ సమావేశమునకు గ్రామ పెద్దలయిన శ్రీ పెద్దిరెడ్డి తిమ్మపతిరెడ్డిగారు అధ్యక్షత వహించిరి.

శ్రీ యం మనోహర్ రెడ్డిగారు తమ ప్రారంభోపన్యాసములో "గ్రంథాలయాన్ని స్థాపించుకోగానే లాభం లేదు. దాన్ని అభివృద్ధిలోకి తీసుకరావాలి. అందరు దాని అభివృద్ధిని కాంక్షించాలి, మా ఊరు మాపాఠశాల మార్గంథాలయము మాది అనే భావాన్ని పెంపొందించుకోవాలి. ఒక గ్రామంలో గ్రంథాలయమున్నదంటే ఆ గ్రామప్రజలు తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కాంక్షించుచున్నారని అర్థం. ప్రజలు అందరు కలిసి మెలిసియుండి గ్రంథాలయాన్ని అభివృద్ధి పరచుకొని విజ్ఞాన వంతులుగా తయారుకావలయును. మీ అందరి సహకారములతో యీ గ్రంథాలయమును ఒక ఉన్నతమైన గ్రంథాలయముగా రూపొందాలి" అని చెప్పారు.

తర్వాత గ్రంథాలయ ఉపాధ్యక్షులు శ్రీ వి.వి. రాజలింగం మాట్లాడుతూ "మన గ్రామప్రజలు సమాజంగా విజ్ఞాన వంతులేకాని వారి విజ్ఞానం పెంపొందించుకోవటానికి సరియైన సాధనములులేవు. వారి విజ్ఞానం కనపరిచే అవకాశంలేదు వారి విజ్ఞానము పెంపొందాలంటే ప్రతి ఊరికి గ్రంథాలయ ముండుట ఎంతైనా అవశ్యకత యున్నది. గ్రంథాలయములు గ్రామానికి తలమానికిగా తయారుకావాలి" అన్నారు.

గ్రంథాలయ కార్యదర్శి శ్రీ కె. రాంరెడ్డిగారు తమ ఉపన్యాసములో దేశ పురోభివృద్ధికి, నవశీవన విధానానికి గ్రంథాలయములు ఎంతో ప్రాధాన్యత వహించియున్నవన్నారు.

వెలుటూరు ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం వార్షిక సమావేశం

వనపర్తి, అక్టో 12

తేది 26-9-62 రోజున వెలుటూరు ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం నాల్గవ వార్షిక మహాసభ సంఘ అధ్యక్షులు శ్రీ చింతల బుర్రన్న అధ్యక్షతలో జరుపబడెను. ఉదయము 8 గంటలకు ధ్వజారోహణము గ్రామ మాజీసర్పంచ్ శ్రీ తిమ్మారెడ్డి గారిచే జరుపబడెను.

11 గంటలకుమహాసభప్రారంభోత్సవము శ్రీ కె.వీరస్వామి (జిల్లాకుర్మకుల సంఘ కార్యదర్శి)చే జరుపబడెను. వారు మహాసభకు ప్రారంభోత్సవము చేయుచు సంఘ అభివృద్ధిని గూర్చి తెల్పిరి. 1962 - 63 సంవత్సరము బడ్జెటును శ్రీ కె. బాలప్ప వివరించారు.

సంఘ కార్యదర్శి శ్రీ సాయన్న 1961 - 62 సంవత్సరము నివేదికను చదివి వినిపించిరి.

నూతన కార్యవర్గమునకు ఈదిగువ వారు యెన్నుకోబడ్డారు:

చింతల బుర్రన్న (అధ్యక్షులు), ధోలు వీరప్ప (ఉపాధ్యక్షులు), రేకులంపాట సాయన్న (కోశాధికారి) చింతల సాయన్న (కార్యదర్శి). మూలమల్ల లింగయ్య, కలిగండ్ల సాయన్న, కోతమల్లప్ప, మాదనూరు చంద్రయ్య, సాలె నరసప్ప, ఆవుల బుద్ధన్న, బక్కని పాంపన్న (సభ్యులు).

సుల్తానాబాదు సమితిలో రాత్రిపాఠశాలలు

సుల్తాన్‌బాద్, అక్టోబర్ 12

గాంధీజయంతి సందర్భంగా గూడెం గ్రామంలో రాత్రి పాఠశాలను శ్రీ యం. మనోహర్ రెడ్డి (సమితి యువక మండలి అధ్యక్షులు) ప్రారంభించారు.

పై గ్రామంలోనే కాక యీ క్రింది తొమ్మిది గ్రామాలలో కూడా అదే రోజున రాత్రి పాఠశాలలు ప్రారంభింపబడినవి.

సుల్తానాబాదు, కాకల్ దేవుపల్లె, ఎల్లెడ్, రాగడి మద్దికుంట, గర్రెపల్లి, కోదురుపాక, మొట్లపల్లి, పందిల్ల, మడక.

ఈ సందర్భంగా మొత్తం సుల్తానాబాదు సమితిలో 10 గ్రామాలయందు రాత్రి పాఠశాలలు తెరువబడినవి.

కందిమల్లయ పల్లి మఠంలో దేవి నవరాత్రములు

కడప, అక్టో 12

కడప జిల్లా, బద్వేలు తాలూకా కందిమల్లయపల్లె మఠమునందుజగద్గురు శ్రీవిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి సన్నిధానమున (జీవ సమాధివద్ద) గత నెల 29 వ తేదిమండి యీనెల 8 వ తేదివరకు దేవీ నవరాత్రములు జరిగినవి. అందు లోక శాంతి కొరకు అష్టైశ్వర్యశాంతి హోమములు అర్చనలు జరుపబడెను.

'లేఖావళి'

హుజురాబాద్ మంథని రోడ్డు

ఆర్యా!

హుజురాబాదునుండి మంథని నికలుపు రోడ్డు, తమగులజేవే గ్రామం వరకు వేసి, నిలిపివేశారు. దీనికి కారణమేమిటో ఇంతవరకు తెలుపలేదు. ఈ ప్రాంతంవారికి ఈ రోడ్డు అవశ్యకత ఎంతైనా ఉంది.

ఈ రోడ్డు వేయబడే ప్రాంతమంతా వల్లరేగడి భూములతోనిండియున్నది కావున వ్యవసాయదారుల వర్షాకాలంలో మార్కెటుకు పరుకులు తీసికొని పోవుటకు వీలు కలుగడంలేదు. కావున వారు తమ ఆర్థిక అవసరములను తీర్చుకొనుటకు, పల్లెటూరి పావు వారుకు, అతని ఇష్టమువచ్చిన ధరకు, వారి పరుకులను అమ్ముకొని ఎంతో నష్టపడుతున్నారు. కావున, ఒక రోడ్డు లేనిచో ఈ ప్రాంతంలో ఆ రోడ్డునైనా తొందరగా పూర్తి చేస్తే మా కెంతో సహాయం కాగలదు.

ఈ ప్రాంతపు ప్రజలు చాలా వెనుకబడి పోవడానికికూడా రోడ్డు కొరతే కారణము. రోడ్డులేని కారణముగా ఈ ప్రాంతాలకు ఎవరూ ప్రభుత్వ అధికారులు రాలేకపోతున్నారు. వారు రాకపోవడమువలన, దేశంలో ఏమి జరుగుతున్నదో ప్రజలు తెలుసుకోలేక పోతున్నారు. పాఠశాలకు వెళ్ళే విద్యార్థులకు కూడా చాలా కష్టమగుచున్నది. ఇన్ని కష్టాలను ఎదుర్కొనగల ఈ రోడ్డును వేయడ లో ప్రభుత్వము ఎందుకంత ఆలస్యం చేయుచున్నదో తెలియడంలేదు.

ఈ రోడ్డు వేయడంవలన, మావేరు నదిపై వంతెనకూడా కట్టబడి ప్రయాణీకులకు వర్షాకాలంలో ఎంతో సహాయం కలుగుతుంది. ఒక్కొక్కసారి వర్షాకాలంలో ఎంతో మంది ఆ నదిలో ప్రాణాలు విడుస్తున్నారు. కావున అతి తొందరగా ప్రభుత్వం ఈ రోడ్డు అవశ్యకతను గుర్తిస్తుందని ఆశిస్తున్నాను.

ఖాదీ ఖాద్దారులలో గనదీయమైన, వావిళాల ఖాదీ ఖాద్దారు కూడా ఈ రోడ్డు సమీపమునే యున్నది. దీని కార్మికులకు కూడా ఈ రోడ్డు ఎంతో సహాయపడగలదు. ఇన్ని విధముల సహాయపడగల ఈ రోడ్డును త్వరగా పూర్తి చేయగలరని ఆశిస్తున్నాను.

ఈ విషయమై ఈ ప్రాంతపు ప్రజాప్రతినిధులగు శ్రీ పి. వి. నరసింహారావుగారు (వ్యాయ, సమాచారశాఖ మంత్రి వర్యులు), శ్రీ కె. వి. వారాయణరెడ్డిగారు (యువజైకిడి డెమోక్రటిక్ ఫ్రంట్ నాయకులు), శ్రీ అన్న మల్లారెడ్డిగారు, మరియు శ్రీ బుట్టి రాజారాంగారలు తగు శ్రద్ధతీసుకోగలరని ఆశిస్తున్నాను.

ఇట్లు

యం మనోహరరెడ్డి అధ్యక్షుడు,

సమితి యువకమండలి

సుల్తానాబాదు సమితి.

మహబూబ్‌నగర్-కొత్తకోట రోడ్డు దుస్థితి

ఆర్యా!

మహబూబ్‌నగరమునుండి కొత్తకోట మార్గముగా, వనపర్తికి పోవు ఆర్. టి. సి. బస్సు రోడ్డు బాగులేక పోవడమువల్ల ఒక మాసము నుండి ఆర్. టి. సి. బస్సులు పూర్తిగా ఆపివేసినారు. ఇందువలన ప్రయాణీకులు మితిలేని ఇబ్బందులకు గురియై నష్టములపాలగుచున్నారు. మహబూబ్ నగరము జిల్లా మొత్తము బస్సు రూట్లన్నిటిలోను ఈ బస్సు రూటుపైననే, ఆర్-టి-సి- బస్సులు పూర్తిగా నడువకపోవడముకడు ఆశ్చర్యాన్ని కల్గించుచున్నది. ప్రభుత్వానికికూడ ఎంతో నష్టము కల్గుచున్నది. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వము వెంటనే పైరోడ్డును పరిశీలించి తగు చర్యతీసుకొని యథాప్రకారముగా ఆర్.టి.సి- బస్సులు నడుచు ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తున్నాను.

ఇట్లు

టి. శివన్‌సింగ్

(నాల్గవ పేజీ చూడుడు)

ఘటకేశర్‌లో నాటక కళానికేతనము

ఘట్‌కేశరం, అక్టో 12

యిచ్చట గ్రామ పంచాయతి అధ్యక్షులు శ్రీ ఆంజనేయ శర్మ అధ్యక్షతలో గ్రామ ప్రముఖులైన శ్రీలక్ష్మారెడ్డిచే కళానికేతన భవననిర్మాణశంకుస్థాపనోత్సవము జరిగినది.

పురప్రజలు, ఖూల్ బాండు వర్కర్లు యూనియన్ నాయకులు సమావేశములో పాల్గొని జైజై నినాదములు తేసిరి.

కేంద్ర సమాచార, రేడియో శాఖ మాత్యులు డాక్టర్ వి. గోపాలరెడ్డి అక్టోబరు 18 వ తేదీ ఉ: 9-25 గంటలకు ఢిల్లీనుండి హైద్రాబాద్‌కువిమానములో వచ్చి 14 వ తేదీ సా: 6-05 గంటలకు విమానంలో బొంబాయి వెడలారు.

గుంటూరు మున్సిపల్ కౌన్సిల్‌కు యెన్నికలు

గుంటూరు, అక్టోబర్ 12

గుంటూరు పట్టణ మున్సిపల్ కౌన్సిల్‌కు యెన్నికలు వచ్చే డిసెంబరులో జరుగుతాయని రూఢిగా తెలుస్తున్నది.

4 వ సంయుక్త వారం

శ్రీ కృష్ణసాయి ఫిలింస్ వారి:

మాయా మోహిని

(తెలుగు)

తా: రాజశ్రీ, హరిణి, లీలావతి, జయశ్రీ, ఉదయకుమార్.

దర్శకత్వం: H. కృష్ణమూర్తి

సంగీతం: రాజన్ & నాగేంద్ర

అశోక్- హైద్రాబాద్

మనోహర్- సికింద్రాబాద్

ఆటలు: 8-00, 6-15, 9-30 గం:

—పూర్ణ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి

త్రికాంత్ పిక్చర్స్ సీతాసులోచన

(తెలుగు)

తా: అంజలీదేవి, ఎన్. టి. రామారావు.

ప్రభాత్ హైద్రాబాద్.

అలంకార్ సికింద్రాబాద్.

ఆటలు: 3-30, 6-00, 9-30

—విజయ విడుదల.

వెండి బంగారువరలు

సముద్రాల రామానుజాచారి చంద్రయ్య

ఫోన్ నెం. 4990

హైద్రాబాద్, అక్టోబర్ 11

బంగారం	117-50
అశోక్ ఫ్రీప్	117-75
వరసు	95-00
కెండి(1 కిలో)	215-00
చిల్లర	2-20

విజయవంతమైన 13 వ వారం!

పూర్తి నూతన కథావస్తువును చూచి ఆనందించండి

ఫిల్మాలయా సమర్పించు:

ఎస్. ముఖర్జీస్:

ఏక్

ముసాఫిర్ ఏక్ హసీనా

తా: జాయ్‌ముఖర్జీ, సాధన.

సంగీతం: ఒ. పి. నయ్యర్

దర్శకత్వం: రాజ్‌ఖోస్లా.

నిర్మాత: ఎస్. ముఖర్జీ

నౌరంగ్- హైద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

8 వ వారం

మరియు హ బీట్- బాంబేడ్

2 వ వారం

రాజరాజేశ్వరి- వరంగల్

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

8 వ సంయుక్త వారం

నందిపిక్చర్స్:

నాగార్జున



(తెలుగు)

తా: జి. వరలక్ష్మి, సంధ్య, శాంతారావు, రాజబాబు, వాగయ్య, రమణారెడ్డి, మిక్కిలినేని, రమాదేవి, సత్యనారాయణ.

సంగీతం:

రాజన్ అండ్ నాగేంద్ర

దర్శకత్వం: వై. వి. రావు

నిర్మాత: కె. ఎమ్. నాగన్న

సాగర్ హైద్రాబాద్

సెలెక్టు లోలారట్

ఆటలు: 3-30, 6-00, 9-30.

లక్ష్మి వరంగల్

—వాణి విడుదల.

8 వ సంయుక్త వారం

హిరేన్ ఖిరాస్:

మెహిందీ లగి మేరె హాత్

తా: శశికపూర్, నంద, అశోక్‌కుమార్, బి. బి. ఖల్లా.

దర్శకత్వం: సూరజ్ ప్రకాష్ సంగీతం: కళ్యాణ్‌జీ - ఆనంద్‌జీ

లిబర్టీ హైద్రాబాద్

ప్రకాష్ మంగళ్‌హాట్.

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

రాజ్యం పిక్చర్స్:

హరిశ్చంద్ర తెలుగు

కమల్ హైద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

గొప్ప ఆకర్షణ:

"భద్రాచల సీతారామ కళ్యాణం"

—టి. వి. పిక్చర్స్ విడుదల.



సరిలేదు

సుందరమైన స్త్రీల చేతిరుమాల వాడుటకు

ఆహ్లాదకరమైన సబ్బు, మాయా

నాలుగు బిళ్లలు కొన్నప్పుడు

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్

వివాహములకు సరియు

కార్యాలయములకు కౌచుర్



చాపలు, తివాసీలు కంబళ్లతో అలంకరించండి

కౌచుర్‌లోర్ట్
పో బాక్స్ తి పేర్ని రిపోర్ట
క, ప్రైవేటు బాక్స్, చర్మగేట్, హైదరాబాదు.
16-ఎ, ఆఫీసు అడ్రస్, మ్యాన్షన్-1, ఫోన్: 26988
1,155, మెయిన్ రోడ్, మద్రాసు-2, ఫోన్: 85787
1-2, మహబూబ్ కాంప్లెక్స్, బెంగుళూరు-1, ఫోన్: 70216
22, లోయర్ స్ట్రీట్ (ఫస్ట్ ఫ్లోర్ ప్రక్కన)
కలకత్తా-16, ఫోన్ 44-5287

అడ్రెసెస్ వీరివద్ద:

ఏ కార్పెట్ సెంటర్ కాంట్రాక్టర్ కౌచుర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్, నం. 423, 16/17, సెంట్రల్ అవెన్యూ, గాంధీనగర్, బాంబే-2.
ఏ హైదరాబాద్ కాంట్రాక్టర్ సెంట్రల్ కౌచుర్ కంపెనీ లిమిటెడ్ 5-8-655, సైదీ రోడ్, హైదరాబాద్.
ఏ కార్పెట్ సెంట్రల్ కాంట్రాక్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్, నం. 11,231, గ్రాండ్ ట్రంక్ రోడ్, మద్రాసు.
మెస్సర్స్ శ్రీ రామ కార్పెట్స్, పిలార్ రోడ్, విజయవాడ-2
మెస్సర్స్. ఎస్. కె. ఎస్. ఇం. నం. 7, విశాఖపట్నం.

కౌచుర్ పార్ట్
(గ్రాండ్ ట్రంక్ రోడ్ వద్ద కుంగు)

NOTICE

Srimathi Hari Seetha-mma W/O late Hari Rama-murthy resident of New Nallakunta Hyderabad entered in to an agreement with the undersigned to sell her plot No; 64/A-1 in survey No; 496 & 492 in Amberpet garden measuring 300 square yards. Any body having any claim, title or interest in the above said property may communicate their objections in writing or in person to the undersigned within one week from to day. Any objections after that date will not be considered.

Marla Janaki Ram Rao
House No; 1-1-230-2-13
Viveknager; Chikkadpalli,
Hyderadad (A. P.)
Dated 12-10-1962.

సెంట్రల్ రైల్వే

ఏర్‌కండిషన్డ్ బోగీలు, ఫస్ట్‌క్లాస్ బోగీల్లో బెర్త్‌ల అడ్వాన్స్ రిజర్వేషన్

640 కిలోమీటర్లు లేదా అంతకు తక్కువ దూరానికి ప్రయాణం చేసేవారు ఏర్‌కండిషన్డ్ బోగీలో వసతికి, ఫస్టుక్లాస్ బోగీలో వసతికి వారి వౌకర్యానికి మూడో క్లాసులో వసతికి యిప్పటివలె 10 రోజుల ముందుగా కాక ప్రయాణపు తేదీలు మినహా రైళ్ళు బయలుదేరే తేదీకి 20 రోజులు ముందుగా రిజర్వేషన్ అనుమతించబడుతుంది. దీనిని చూపబడి టు 1-11-1962న ప్రారంభమయ్యే ప్రయాణాలకుగాను పై వసతి రిజర్వేషన్ 1962 అక్టోబరు 12 నుండే ప్రారంభమౌతుంది.

ఏర్‌కండిషన్డ్ బోగీలో వసతి

640 కిలోమీటర్ల పైబడిన ప్రయాణాలకు ... మార్పులేదు (నెల రోజులు ముందుగా)
640 కిలోమీటర్లులేదా అంతకన్న తక్కువ ... 20 రోజులు ముందుగా
దూరం ప్రయాణాలకు
లోపలైన్ విదేశీ యాత్రికులకు ... మార్పులేదు (2 నెలలు ముందుగా)

ఫస్ట్‌క్లాస్ లో వసతి

అన్ని ప్రయాణాలకు ... 20 రోజులు ముందుగా
(బొంబాయి-పూనా రైళ్ళలో మాత్రం 8 రోజులు ముందుగా రిజర్వేషన్ జరుగుతుంది.)
లోపలైన్ విదేశీ యాత్రికులకు ... 2 నెలలు ముందుగా

29-9-62 నుండి పూర్వపు నిజాంరాష్ట్రమునకు శ్రీ పి. జి. మాధవ్ మద్రాసు నుండి పొన్నలూరు బ్రదర్స్

భాగ్యరేఖ (తెలుగు)

చిత్రము యొక్క
డిస్ట్రిబ్యూషన్ హక్కులను
మేము పొందియున్నాము

కావున అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రదర్శకులు సంప్రదించగలరు :-

పి. వి. వి. ఎస్. ఎమ్. పిక్చర్స్
మోషన్ పిక్చర్స్ డిస్ట్రిబ్యూటర్స్
8093 ఎ. రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి

అన్ని ఆటలు క్రిక్కిరిసి పొరుచున్నవి.
ఢిల్లీ, యు. పి. మరియు తూర్పు పంజాబ్‌లలో బాక్స్ ఆఫీసు రికార్డు చేయుచున్నది.

అలంకార్ చిత్రావారి:

బాత్ ఏక్ రాత్ కి

శ్రీ దేవానంద్, వహీదా రెహమాన్, జానీవాకర్, నళిత, భట్టర్జీ, ఉల్లాస్, జగదీష్ సేఠి, ఎస్. వజీర్, అనిల్ సేన్ చంద్రశేఖర్.

దర్శకత్వం: శంకర్ ముఖర్జీ
సంగీతం: యస్. డి. బర్మన్
లిరిక్స్: మజ్రూహ్

ప్యాలెస్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

రెండు థియేటర్లలో నేడు రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.
—కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ విడుదల.

Edited printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd. at Golkonda printing Press (A. P.)

శ్రీరఘుపతి వెంకటరత్నంనాయుడు శతజయంతి

బందరు, అక్టోబరు 12

బందరు పురపాలక సంఘము ఆధ్వర్యాన పురపాలక సంఘ భవనమున శ్రీ వాయుడుగారి తైలచిత్రపటము, ఆవిష్కరణ ఉత్సవం జరిగిన అనంతరం బందరు పిల్లలకుమిఠాయివంచి పెట్టబడినది.

పాలకులవారు పురమందిరములో సహగంగనభకు చైర్మన్ పర్వాల గోపాలరావు అధ్యక్షత వహించారు. స్థానీయ కౌన్సిలరత్నం వాయుడు నర్సియన్ భాష, ఉర్దూ భాష, ఇంగ్లీషు భాషలలోను పెద్దపండితుడు. మహామేధావి; సంఘ సంస్కర్త. వారుపదోపాధ్యాయుడుగా ఉండి పట్టాభి సీతారామయ్య. ముట్టూరి కృష్ణారావు గారి వంటి మహామేధావుల నందరినీ కయారుచేసినవారు. వారి కార్యదీక్ష గుణగణాలు మనమంతా అలవర్చుకోవాలని ఈ క్రింది పెద్దలు ఉపన్యసించారు.

(శ్రీ) యం. శివశామయ్య (ప్రిన్సిపాల్) నేషనల్ కాలేజి. (శ్రీ) యం. బాలచంద్రరావు (సెక్రటరీ - లైన్స్ క్లబ్), (శ్రీ) కె. నరసింహారావు మాజీ పురపాలక అధ్యక్షులు. (శ్రీ) కె. శివ రామశాస్త్రిగారు ఆంధ్రాబ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజరు, (శ్రీ) కొడాలి అంజనేయులుగారు (అకౌంటెంట్). కె. వి. మల్లిశాస్త్రిగారు (రిటైర్డు-పబ్లిక్ హెల్త్ ఇన్స్పెక్టర్), అధ్యక్షులు గోపాలరావుగారు మాట్లాడుతూ వారు 1925లోనే సంఘకోసం అపూర్వసేవ చేసిన వ్యక్తి. వారి మేధాశక్తి మన అందరికీ కీర్తి తెచ్చింది. మునిసిపల్ వైస్ ఛైర్మన్ వందన సమర్పణతో సభ ముగిసినది. (వ్య. వి.)

దక్షిణ మాండలిక సమితి సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 12

దక్షిణ మాండలిక సమితి నవంబర్ 3, 4 తేదీలలో మద్రాసులో సమావేశమవుతుంది. దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఆంధ్రప్రదేశ్, కేరళ, మద్రాస్, మైసూరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు యీ సమితిసభ్యులు.

ఈ సందర్భంగా, దేశీయాంగ మంత్రి మాండలిక ఉమ్మడిపోలీసు రిజర్వు దళానికి కూడా ప్రారంభోత్సవం జరుపుతారు.

1956వ సంవత్సరపు రాష్ట్రపునర్వ్యవస్థీకరణ చట్టం నిబంధనల మేరకు రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన పథకంలో 1960 నవంబర్ లో ఉత్తర, దక్షిణ, పశ్చిమ, తూర్పు మధ్య మాండలిక సమితులు 1956 నవంబరులో ఏర్పడ్డాయి.

కల్తీవ్యాపారనిరోధానికి కఠినచర్యలు

రాష్ట్రమహిళా సదస్సు తీర్మానం

హైదరాబాద్, అక్టో 12

ఆహార పదార్థాలు, మందుల్లో ఇటీవలగా పెచ్చుమీరుతున్న కల్తీ వ్యాపారాన్ని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వము స్థానికాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిలభారత మహిళాసదస్సు రాష్ట్రశాఖ నిన్న కల్తీ వ్యాపార వ్యతిరేక దినం సందర్భంగా సమావేశం జరిపి తీర్మానంచేసింది.

డిప్యూటీ స్పీకర్ శ్రీవాసుదేవ్ వాయ్ అధ్యక్షత వహించారు. అఖిలభారత మహిళాసదస్సు, ఉపాధ్యక్షురాలు శ్రీమతి పేరిమల శాగువ్వ, ఆహార పదార్థాలు మందులకు చెందిన ప్రభుత్వ ఎనలిస్టు డా॥ ఎం. కృష్ణమూర్తి, మెడికల్ సర్వీసెస్ రిటైర్డు డైరెక్టర్ డా॥ ఎన్. డి. లోఖండే కూడా ప్రసంగించారు.

పాకిస్తాన్‌లో కొత్త భారత హైకమీషనర్

న్యూఢిల్లీ, అక్టో 12

ఇటీవలి వరకూ పెకింగ్‌లో భారత రాయబారిగా ఉన్న శ్రీ గోపాల స్వామి పార్థసారథి పాకిస్తాన్‌లో భారత హైకమీషనరుగా నియమింపబడ్డారు.

పోలేపల్లిలో యువకమండలి యేర్పాటు

మహబూబ్‌నగర్, అక్టో 12

మహబూబ్‌నగర్ జిల్లా పోలేపల్లి గ్రామంలో వెలకొల్పబడ్డ యువకమండలికి శ్రీ కె. రఘునందరెడ్డి యిటీవల ప్రారంభోత్సవం చేశారు. శ్రీ రఘునందరెడ్డి శ్రీ కె. వి. రెడ్డియువకులకుతుంచివలసినదనిస్తూ ఉపన్యసించారు శ్రీ వి. లింగారెడ్డి వందన సమర్పణ చేశారు. యువకమండలికి జరిగిన యెన్నికలలో నూతన కార్యవర్గానికి యీ క్రింద వారు యెన్నికైనారు: అధ్యక్షు ఉపాధ్యక్షులు శ్రీ యుతులు వర్గు నర్సిములు గౌడ్, వుద్దుల పెంటయ్య కార్యదర్శి శ్రీ వి. లింగారెడ్డి కోశాధికారి శ్రీ కె. ముత్యాలు రెడ్డి శ్రీ కె. వి. రెడ్డి, శ్రీ యుతులు వి. బి. ప్రభాకర్, ఎ. ధర్మారెడ్డి, డి. లక్ష్మణ్ శ్రీ కె. వి. యిస్తారి, ఆత్మారామ్.

సిద్దిపేట చేనేతసహకార సంఘం వార్షికమహాసభ

నూతన కార్యవర్గం ఎన్నిక

(మా వి.)

సిద్దిపేట, అక్టోబర్ 12

సిద్దిపేట చేనేత సహకార సంఘం మహాసభ స్థానిక సీమాహాలులో శ్రీ రచ్చకృష్ణయ్యగారి అధ్యక్షతన తేది 27 సెప్టెంబర్ 62న జరిగినది. కార్యదర్శి శ్రీ గుండుగౌడ్ కార్యదర్శి నివేదికను సమర్పించారు.

తరువాత సభలో అలజడి చెలరేగిన కారణంగా మహాసభ ఎన్నికల కార్యక్రమము వాయిదా వేయబడి తేది 4 అక్టోబర్ 62న తిరిగి మహాసభ ఎన్నికల కార్యక్రమము శ్రీ రచ్చకృష్ణయ్యగారి అధ్యక్షతన జరిగినది.

ఉదిగున పేర్కొనబడిన కార్యవర్గం 1962-63వ సంవత్సరమునకు ఎన్నుకోబడినది.

అధ్యక్షుడు శ్రీ బూరబారాయణ. ఉపాధ్యక్షుడు శ్రీ మామిడ్యాల లొరాయ్య, కార్యదర్శి శ్రీ వడ్డెవల్లి రామకృష్ణయ్య. కోశాధికారి శ్రీ అబ్బనినరస్యయ్య, కార్యవర్గ సభ్యులు. శ్రీ యుతులు కడవేర్గు రాజయ్య, ఇకురుల్లచంద్రయ్య, చిప్పబారాయణ, గడ్డం అంజయ్య, బూరంబారాయణ, భీమనిబారాయణ, మారంరాజయ్య గారలు.

తరువాత స్థానిక సభ్యులకు అల్పాహారమిందు. వర్గరామస్తులకు భోజన వసతి కల్పించబడింది.

పీడ్కోలుసభ

సదరు విరమణ చేయనున్న కార్యవర్గమునకు సంఘకార్యకర్తలు శ్రీ బి. రామచంద్రం, బి. ఎల్. యల్. బి. అధ్యక్షతన పీడ్కోలు సభ ఏర్పాటుచేశారు. శ్రీ యుతులు మిట్టపల్లి శ్రీరాములు, తుమ్మబాల రాజం, పెండెంబారాయణ ప్రసంగించారు. మాజీ అధ్యక్షుడు శ్రీ రచ్చకృష్ణయ్య మరియు కార్యదర్శి శ్రీ గుండుగౌడయ్య మాతన కార్యవర్గం వారు బాధ్యతాయుతముగా సంఘ వ్యవహారములను జరుపుతారని తెలిపారు.

సంఘం మేనేజరు శ్రీ పెండెం బారాయణ కృతజ్ఞతలతో సభ ముగిసినది. తర్వాత అల్పాహార విందు జరిగినది.

కరీంనగర్‌లో వన్యమృగ వారోత్సవాలు

కరీంనగర్, అక్టోబర్ 12

స్థానిక ఎస్. ఆర్. ఆర్. ప్రభుత్వ కళాశాల అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యాన యీనెల 8 న యిక్కడ భారీ యెత్తున వన్య మృగ వారోత్సవము జరిగినది. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఐ. వి. చలపతిరావు ఉత్సవ సభకు అధ్యక్షతవహించారు. డివిజనల్ అటవీ శాఖాధికారి శ్రీ టి. వి. కేశవరావు అతిథులకు స్వాగతం చెప్పి వన్యమృగ వారోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు. శ్రీయుతులు వి. బి. సుబ్రహ్మణ్యం (ఎగ్జిక్యూటివ్ యింజనీరు) కె. వి. నరసింహారావు (పబ్లిక్ ప్రాసిక్యూటర్) జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి శ్రీ యం. వెంకటరమణ ప్రభృతులు సభలో ప్రసంగించారు.

ఉత్సవ సందర్భంలో విద్యార్థులకు నిర్వహించబడ్డ పోటీలందు పాల్గొని గెలుపొందినవారికి శ్రీమతి కేశవరావు బహుమతి ప్రదానం చేశారు. కాలేజి విద్యార్థి సంఘ అధ్యక్షులు శ్రీ కె. నర్సింగరావు వందనసమర్పణచేశారు. ఫిలింప్రదర్శనంతో కార్యక్రమం ముగిసింది. కరీంనగర్ రోటరీక్లబ్ అధ్వర్యాన మున్సిపల్ బంగళాలో వన్యమృగ వారోత్సవం యీనెల 9 న జరిగింది.

వాంకిడిగ్రామంలో యువజన సంఘమేర్పాటు

వాంకిడి, అక్టోబర్ 12

శ్రీ చిలివిఠల్ [వాంకిడి పంచాయతి సమితి అధ్యక్షులు] చే వాంకిడి యువజన సంఘ ప్రారంభోత్సవము గత నెల 28 న చేయబడినది. శ్రీ గాదె పాండయ్య అధ్యక్షతన సమావేశము జరుపబడినది. ఈ సమావేశమునకు శ్రీ యస్. హన్మంతరావ్ [డి.డి.ఓ] శ్రీ వి. నారాయణ [యస్. ఇ. ఓ] మరియు తదితర జిల్లాకు అధికారులు పురప్రముఖులు ఈ సమావేశమునకు హాజరు అయిరి. శ్రీ వి. నారాయణ [యస్. ఇ. ఓ] సమావేశములో యువజన సంఘ కార్యక్రమములుమరియు ధ్యేయములగురించి ప్రసంగించిరి. సమావేశానంతరము వివిధ కార్యక్రమాలు జరిగినవి.

యువజన సంఘ నూతన కార్యవర్గానికిదిగువవారు యెన్నికైనారు

శ్రీ ఆర్. శ్రీ నివాస్ రావ్ అధ్యక్షులు, శ్రీ డి. కిష్టయ్య ఉపాధ్యక్షులు, శ్రీ వి. బాపూరావ్ కార్యదర్శి శ్రీ ఆర్ పురుషోత్తము ఉప కార్యదర్శి శ్రీ ఆర్. చిన్నరంగయ్య కోశాధికారి. సభ్యులు పాచ్ బుదాజి, ఇ. ధర్మాజి. డి. లక్ష్మణ్ శ్రీ కె. డా, వి. యిస్తారి, ఆత్మారామ్.

అమెరికా రాయబారి గాల్‌బ్రైత్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్థలాన్ని 10 వ తేదీన సందర్శించినప్పుడు అక్కడి అమెరికా భారీ పరికరాల శిక్షణ కేంద్రంవద్ద తీయబడిన చిత్రం.



తిరుపతిలో బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చే యాత్రికుల సౌకర్యార్థం రాష్ట్ర సమాచార శాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శనను సమాచార మంత్రి శ్రీ పి. నరసింహారావు సందర్శించారు.

కుషైగూడాలో మేడ్చెల్ సమితి అధికారులు ఇటీవల ఏర్పాటుచేసిన రేడియో మహిళాశ్రోతల క్లబ్ సభ్యురాండ్రు.

నిజామాబాద్‌లో రాష్ట్ర వాలీబాల్ టోర్నమెంట్లు

కలెక్టర్ ప్రారంభోత్సవం

నిజామాబాద్, అక్టో 12

రాష్ట్ర వాలీబాల్ టోర్నమెంట్స్ నేడిక్కడ కలెక్టర్ శ్రీ నటరాజన్ చే ప్రారంభించబడ్డాయి. శ్రీ ఎ కిషన్ దాస్ కలెక్టర్‌కు స్వాగతం చెప్పారు. టోర్నమెంట్ల ప్రారంభోత్సవ సభకు జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ హనుమంతరెడ్డి అధ్యక్షత వహించారు.

నేడు ఉదయం మధ్యాహ్నం ఆడవారి జట్టు, మగవారి జట్లమధ్య పోటీలు పాగాయి వాటి ఫలితాలివి:

ఆడవారిజట్ల పోటీ ఫలితాలు:: కేశవమెమోరియల్ గరల్స్ హైస్కూలుపై కాన్వెంట్ గరల్స్ హైస్కూలు జట్టు గెలుపు 15-12, 15-12; వివేకవర్ధని గరల్స్ హైస్కూలుపై రోటరీ కాన్వెంట్ గరల్స్ హైస్కూలు గెలుపు 15-8, 1 -7; కేశవమెమోరియల్ జట్టుపై వై.ఎం.సి.ఏ. గరల్స్ జట్టు గెలుపు 15-2, 15-5; రోటరీ కాన్వెంట్ జట్టు గెలుపు 15-3, 15-8

మగవారిజట్ల పోటీ ఫలితాలు: వివేకవర్ధని హైస్కూల్ గ్రౌండ్ జట్టుపై ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు గెలుపు 15-8, 15-13; కామారెడ్డి జట్టుపై ఆర్. ఆర్. సి. జట్టు విజయం 15-18, 16-7; దారుస్సలాం హైస్కూలుపై కొత్తగూడెం జట్టు గెలుపు 16-4, 15-10; ఆంధ్రప్రదేశ్ పోలీస్ "బి" జట్టుపై ఏ ఓ సి. సెంటర్ జట్టు గెలుపు 16-7, 15-7; లాలాగూడా వర్క్ షాపుపై వై.ఎం.సి.ఏ. జట్టు విజయం 15-8, 15-8; నిజామాబాద్ జట్టుపై సి.ఎల్. గెలుపు 15-5, 15-8; కొత్తగూడెంపై ఆంధ్రప్రదేశ్ పోలీసు "ఏ" జట్టు విజయం 15-9, 15-8, కామారెడ్డిపై విక్టరీ ప్లేగ్రౌండ్ జట్టు గెలుపు 15-2, 15-10; దారుస్సలాం హైస్కూలుపై ఆర్. ఆర్. సి. గెలుపు 15-18, 15-18; కామారెడ్డి జట్టుపై ఆంధ్రప్రదేశ్ పోలీస్ "ఎ" జట్టు గెలుపు 15-2, 15-4; పోలీసు "బి" జట్టుపై వై.ఎం.సి.ఏ. గెలుపు 15-18, 15-18; సి.సి.ఎల్.పై ఎ ఓ సి. సెంటర్ విజయము 15-0, 15-11; నిజామాబాద్ జట్టుపై వై.ఎం.సి.ఏ. జట్టు విజయం 16-, 15 1; లాలాగూడా వర్క్ షాపుపై పోలీసు "బి" జట్టు గెలుపు 15-11, 15-6.

ఆదివారంవాడు సెమీఫైనల్స్ జరుగుతాయి

నిత్యావసర వస్తువులు

మెసర్స్ కల్వ సూర్యనారాయణ కమిషన్ ఏజంటు ఉస్మాన్‌గంజ్ ఫోన్ నెం 4412
హైదరాబాద్, అక్టో 11

క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100కిలోల గ్రాములు)

పాలకుర్లు బియ్యం	55-00	58-50
గుజ్జలు	61-00	62-00
నెం. 19 నెంబర్లు	58-00	58-00
దొడ్డుబియ్యం	48-00	51-00
గర్కలు	50-00	58-00
వానకరాంలు	55-00	59-00
జంగాయతీగెలు	67-00	69-00
గొపెలియ్యం	42-00	43-00
24 నెంబర్లు	85-00	87-00
ఎస్. కె. కె. బియ్యం	84-00	85-00
పాండ్లు	68-00	70-00
వరంగల్ పాండ్లు	68-00	78-00
కుసుమబియ్యం	58-00	59-00
పచ్చళ్ళొన్నలు	85-00	88-00
చట్టొన్నలు	84-00	87-00
తెలంగాణ్ణలు	58-00	59-00
పసుపు	178-00	180-00
కందులు పెద్దవి	59-00	62-00
కందులు చిన్నవి	58-00	57-00
మినుములు	68-00	78-00
పెసలు	49-00	51-00
పెసలు	45-00	47-40
ఉలవలు	81-00	82-00
శెనగలు	58-00	60-00
తువరపప్పు	240-00	300-00
చింతపండు	80-00	118-00
వల్లిగడ్డ	18-00	24-50
యెల్లిగడ్డ	108-00	118-00
శెల్లనువ్వులు	90-00	100-00
ఆముదాలు	60-00	61-00
ధనియాలు	55-00	65-00
కుసుమలు	70-00	75-00
ఇలాతిపల్కు పెద్దది	105-00	108-00
ఇలాతిపల్కు సం॥ కి	80-00	82-00
బిన్‌సిగోధుమలు	68-00	75-00
శర్బతి గోధుమలు	44-00	60-00
పతిగింజలు	68-00	68-50
కందిపప్పు పెద్దది	77-00	80-00
కందిపప్పుచిన్నది	72-00	74-00
పెసరపప్పు	57-00	62-00
మినుపప్పు	89-00	101-00
పెసరపప్పు	63-00	65-00
పల్కునూనె 10కిలోలు	18-12	18-25

ఎన్నికల దరఖాస్తులలో ఆరింట ఒక వంతు పరిష్కారం

ఆంధ్రప్రదేశ్‌నుండి మూడు మాత్రమే

న్యూఢిల్లీ, అక్టో 12

మూడవ జనరల్ ఎన్నికలకు సంబంధించివచ్చిన 887 ఎన్నికల దరఖాస్తులలో ఆరవ వంతు అంటే 82 దరఖాస్తుల విషయంలో యిప్పటివరకూ చర్యతీసుకోవడం పూర్తయింది. ఆంధ్రప్రదేశ్‌నుండి వచ్చిన 29 దరఖాస్తుల్లో 8 దరఖాస్తులు మాత్రమే పరిష్కారమయ్యాయి.

ఎన్నికల చట్టంలోని పొంతేలిక అవసరాలను పాటించని కారణంగా 19 దరఖాస్తులు కొట్టివేయబడ్డాయి. మిగిలిన 48 దరఖాస్తులను ఎన్నికల ట్రిబ్యునళ్ళు విచారించాయి. దాఖలు చేసిన ఎన్నికల దరఖాస్తులు, పరిష్కారం చేసిన దరఖాస్తుల సంఖ్య రాష్ట్రాల వారీ వివరాలు యీ క్రింద యివ్వబడ్డాయి.

రాష్ట్రం	దరఖాస్తు సంఖ్య	పరిష్కరించినవి
అస్సాం	9	4
బీహార్	88	6
గుజరాత్	18	8
జమ్మూకాశ్మీర్	11	2
మధ్యప్రదేశ్	89	7
మద్రాసు	18	4
మహారాష్ట్ర	20	4
మైసూరు	18	—
ఒరిస్సా	2	—
పంజాబు	65	6
రాజస్థాన్	85	6
ఉత్తరప్రదేశ్	64	8
పశ్చిమబెంగాల్	18	4
మణిపూరు	1	—

దాఖలుచేసిన 887 ఎన్నికల దరఖాస్తులలో 809 శాసనసభ ఎన్నికలకూ, 46 లోకసభ ఎన్నికలకూ, 5 రాజ్యసభ ఎన్నికలకూ, 6 శాసనమండళ్ళకూ, ఒకటి ప్రాంతీయమండలి ఎన్నికలకు సంబంధించినవి. 1957లో వచ్చిన 472 ఎన్నికల దరఖాస్తులలో 59 పార్లమెంటరీ నియోజక వర్గాలకు 413 శాసనసభ నియోజక వర్గాలకు సంబంధించినవి.

దరఖాస్తుల విచారణకు నెలకొల్పిన ట్రిబ్యునళ్ళు రాష్ట్ర హైకోర్టులు ఎంచుకుని ఆమోదించిన జిల్లాన్యాయమూర్తుల జాబితాలనుండి ఎంచుకున్నవారితో వున్నట్టివే. 8 హైకోర్టు హైకోర్టు న్యాయమూర్తులతో 9 ట్రిబ్యునళ్ళు నెలకొల్పబడ్డాయి.

కుమారి దశరథ్ మాథూర్

చిత్రకళాప్రదర్శనం ఈనెల 15వ తేదీ సాయంత్రం 5 న్నరకు అమెరికా సాంస్కృతిక కేంద్రంలో ప్రారంభించబడుతుంది. శ్రీ పులిజాల హనుమంతరావు తన అమెరికా పర్యటనమత్రవాలను చెబుతారు చిత్రకళా ప్రదర్శనము నవంబరు 5 వరకు ఉంటుంది.

శ్రీ సత్యనారాయణ స్వామి

ముదిరాజ మహాసభ (హైదరాబాదు) ఆధ్వర్యాన మోజంజాహి మార్కెటు సమీపములో నున్న ముత్తీర్ బాగ్ దేవాలయములో యీ నెల 14న శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతము మరియు బంధుమిత్ర సమ్మేళనము జరుగును. వివిధ కార్యక్రమములు యేర్పాటు చేయబడినవి.

(మూడవ పేజీ తరువాయి)

గ్రాండ్ ట్రంక్‌రోడ్డు-దుస్థితి

ఆరా:

మదరాసునుండి పరిహద్దు నుండి హైదరాబాదువరకు పోవు గ్రాండ్ ట్రంకురోడ్డు దుస్థితిచూచిన, అనుభవించినగాని తెలియదు. ఈ రోడ్డు పురాతన రహదార్లలో నాశనమైయుండి, రెండు పెద్దనగరములను కలుపుతూండి జాతీయ ఆదాయమునకు తోడ్పడుతుంది గూడ మన ప్రభుత్వం ఆశ్రద్ధ వహించుచున్నదంటే శోచనీయము.

నేను ఇటీవల హైదరాబాదునుండి మదరాసుకు కారులో ప్రయాణించినాను. నా పరిస్థితి, కారుపరిస్థితి అతిగ వర్ణనకే యెరుక. కారుఉపయోగం కాకుండ పాడై పోయింది. మనరాష్ట్ర రహదార్లస్థితి చూస్తే హృదయం తరుక్కుపోతుంది. ఈ ట్రంకురోడ్డుకు మాత్రము 75 శాతము కేంద్రప్రభుత్వపు గ్రాంటు యిస్తున్నది. ఈ గ్రాంటు ఏమవుతుందో ప్రభుత్వమెందుకు శ్రద్ధవహించటం లేదో కారణం కానటంలేదు. లోపమెవరిదో కూడా గోచరించటంలేదు.

మన మంత్రులు బహుశా కారులో ప్రయాణించక పోవడం, విమానంలో పోవడానికి కారణ మేమంటే, అవస్థ పడలేక వేమో అనిపిస్తుంది. కనీస మికవైన ప్రయాణీకుల యిక్కట్టులను గుర్తించి, నమ్మిన భారం వహిస్తున్న ప్రజలకు సౌకర్యం కలిపించు దరని నమ్ముతున్నాను.

ప్రక్కనున్న మన సోదర మదరాసు రాష్ట్రమును ఆదర్శముగా పెట్టుకొని మదరాసార్లను కావి మెరుగులు తీర్చి దిద్దుతారని అనిస్తున్నాను. ఇట్లు

కె. ఎం. చంద్రశేఖర్ రెడ్డి
చిత్తూరు 10-10-62

చైనాపట్ల కఠిన చర్యలు

ఆచార్య రంగా అభ్యర్థన

కలకత్తా, అక్టో 12

భారత ప్రభుత్వ విదేశాంగ విధానంలో గొప్ప మార్పు రావాలనీ చైనాపట్ల కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలనీ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగా నేడిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

చైనా ఎంతకూ మనభూభాగాన్ని క్రమ క్రమంగా ఆక్రమించుకోడానికే కృత నిశ్చయమై ఉన్నట్లు స్పష్టపడుతున్నదని అందువల్ల యీ దురాక్రమణను గట్టిగా నిరోధించాలనీ శ్రీ రంగా పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో గల జిల్లా

పంచాయతీ ఆఫీసరు (కలెక్టరు-పంచాయతీ విభాగం) కార్యాలయాన్ని, డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ల (హైదరాబాద్ తూర్పు, పడమర) కార్యాలయాన్ని హిమాయత్‌నగర్ సెంట్రల్ ఆయిల్ సీడ్స్ శాఖ సమీపానగల జాస్మిన్ కాలేజి 8-3-103/1 నెంబరు భవనానికి మార్చారు.

స్పానిష్ విమాన ప్రమాదంలో

[illegible] మంది మృతి

మాడ్రిడ్, అక్టోబర్ 12

ఒక స్పానిష్ విమానం సేవిల్ రాష్ట్రంలోని కొండల్లో ఢీకొనినందు పోయిన ప్రమాదంలో విమానంలో ఉన్న మొత్తం 88మంది చనిపోయారు.

తప్పక చూడండి!



ఐసంత్ ప్యారడైజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
—ఈస్టిండియా విడుదల.

16 వ సంయుక్త వారం!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్:

కులగోత్రాలు

నిర్మాత: ఎ. వి. సుబ్బారావు
దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ.

దీపక్ హైదరాబాద్
రాజేశ్వర్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
నవయుగ